Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 303 విశాఖపట్నం, 21 సెప్టెంబరు 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## సాధ్యం కానీ ధరలకు నెయ్యి కాంట్రాక్ట్
## కాంట్రాక్టర్‌పై న్యాయపరమైన చర్యలు: టీటీడీ ఈవో



దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోన్న తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూ కల్తీ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు స్పందించారు. శ్రీవారి లడ్డూ నాణ్యతపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలోనే ల్యాబ్ టెస్టులు నిర్వహించామని తెలిపారు. నాసిరకం నెయ్యి కారణంగానే లడ్డూ ప్రసాదం నాణ్యత లోపించిందని ఈవో స్పష్టం చేశారు.

తిరుమల ప్రసాదంలో వాడుతోంది నెయ్యా, నూనె అనే అనుమానాలు రావడంతో సరఫరాదారులకు వార్నింగ్ ఇచ్చామన్నారు టీటీడీ ఈవో శ్యామల రావు. కల్తీ పరిశీలనకు 75లక్షలతో ఏర్పాటు చేయగల ల్యాబ్ కూడా ఏర్పాటు చేయలేదని, గతంలో సరైన పరీక్షలు చేయకపోవడంతో సరఫరా దారులు కల్తీ చేసే అవకాశమిచ్చారని శ్యామల రావు స్పష్టం చేశారు. అలాగే, గతంలో సాధ్యంకానీ ధరలకు ప్రసాదం నెయ్యి కాంట్రాక్ట్ ఇచ్చారని, 220 నుంచి 410 రూపాయలకు ఎలా కాంట్రాక్ట్ ఇచ్చారో అర్థం కాలేదని టీటీడీ ఈవో శ్యామల రావు అన్నారు. తక్కువధరకు కొనడం వల్ల నాణ్యతపై కంట్రోల్ ఉండదని ఇంత తక్కువ ధరకు నెయ్యి సరఫరా చేయడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

ఎఆర్ డెయిరీ కంపెనీ సరఫరా చేసిన నాలుగు ట్యాంకర్ల నెయ్యి క్వాలిటీ లేదని గుర్తించి ఫస్ట్‌టైమ్ టీటీడీ బయట ల్యాబ్‌కు శాంపిల్స్ పంపామని టీటీడీ ఈవో శ్యామల రావు క్లారిటీ ఇచ్చారు. (మిగతా 2లో)

## ప్రజల మనోభావాలతో చెలగాటం ఆడొద్దు: డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి:** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురైనట్లు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. స్వచ్ఛమైన నెయ్యి ధర ఎక్కువ ఉంటుందన్న ఆయన తక్కువ ధరకు వస్తుందని ఎలా కొంటారని గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. లడ్డూ ప్రసాదంపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయని, ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని చాలా మంది ఫిర్యాదు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తితిదేలో ప్రక్షాళన చేపట్టామని పవన్ తెలిపారు. ఫిర్యాదులు వస్తున్నా తితిదే గత ఛైర్మన్, ఈవో పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజల మనోభావాలు గౌరవించకుండా ఆలయ పవిత్రతను దెబ్బతీశారని మండిపడ్డారు. ప్రజల మనోభావాలతో ఎవరైనా చెలగాటమాడితే సహించబోమన్నారు.

## కాంగ్రెస్ తెలంగాణ రైతులను మోసం చేసింది: మహారాష్ట్రలో ప్రధాని మోదీ



తెలంగాణ రైతులను కాంగ్రెస్ మోసం చేసిందని, ఎన్నికల సమయంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత రైతులను పట్టించుకోవడం లేదని ప్రధాని మోదీ మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్దాలో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలోని రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ అత్యంత అవినీతిమయ పార్టీ అన్నారు.

తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ ఆ పార్టీని నడిపిస్తున్నారని ఆరోపించారు. ఈ రోజు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ద్వేషమనే దెయ్యం పూనుకుందన్నారు. నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే భావనే లేదన్నారు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను సొంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారన్నారు. అవినీతమమైన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఆ పార్టీ కుటుంబ సభ్యులే పెద్ద అవినీతిపరులు అని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ గణపతి పూజను కూడా ద్వేషిస్తోందన్నారు. గణపతి పూజకు వెళ్తే రాజకీయాలు ఆపాదించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో గణపతి బప్పాను జైల్లో వేశారని, ఓ (మిగతా 2లో)

## జీవీఎంసీ స్థాయి సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం ఛైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో స్థాయి సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థాయి సంఘం (మిగతా 2లో)

## బాల్య వివాహాలను అరికట్టేందుకు సమష్టి కృషి అవసరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు సమష్టి కృషి అవసరమని కేవలం ఒక్క అధికారులు మాత్రమే చర్యలు చేపడితే సరిపోదని.. తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని యునిసెఫ్ ప్రతినిధులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఉన్నత స్థాయి అధికారులు అభిప్రాయపడ్డారు. దక్షిణ భారతదేశంలో మన రాష్ట్రంలోనే బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. ఈ పరిణామం చాలా విచారకరమని పేర్కొన్నారు. అందరిలో స్ఫూర్తి నింపడం ద్వారా.. అందరి భాగస్వామ్యంతో ఈ పరిస్థితిని మార్చాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఉవాచించారు. కిశోర వికాసం అనే అంశంపై శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రాంతీయ స్థాయి వర్క్ షాప్ జరిగింది. ఏపీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు యునిసెఫ్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్న చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మురళీ కృష్ణ, యునిసెఫ్ ప్రతినిధులు కాశీనాథ్, మేరీ జొనెస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి. చిన్నయిదేవి పాల్గొని వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పాలసీ విధానాలపై, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు.

కౌమార దశలోకి వచ్చే బాలికలతో ప్రత్యేకంగా మాట్లాడాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలపై, వివాహ జీవితంపై పూర్తిగా అవగాహన కల్పించాలని సూచించారు. వారి చదువుకు ఇటు తల్లిదండ్రులు, అటు అధికారులు అధికా ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి (మిగతా 2లో)

పోలికలు — శంకర్




11.11.59

## అట్టహాసంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**పాయకరావుపేట, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం పాయకరావు పేట నియోజక వర్గంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని గుర్తు చేసుకున్నారు. వందరోజుల పాలనపై ఇది మంచి ప్రభుత్వం అని కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఒక పండగ వాతావరణంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. గతంలో ఫించను విషయంలో వృద్ధులను రోడ్లపై నిలబెట్టారని, వాలంటీర్ లేకపోతే ఫించన్లు పంపిణీ చేయలేమనే భావనలో గతంలో అధికారులు ఉన్నారన్నారు.

ఇప్పుడు సచివాలయం సిబ్బంది ఒక్కరోజులో 90 శాతం ఫించన్లు ఇస్తున్నారని చెప్పారు. ఆదివారం సెలవు వస్తే, శనివారమే ఫించన్ పంపిణీ చేసారని గుర్తుచేశారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ ను రద్దు చేయడమే కాకుండా పోలవరం ప్రాజెక్ట్‌కు అత్యధిక నిధులు తీసుకువచ్చిన ఘనత ఎన్డీయే కూటమిది అన్నారు. పాయకరావుపేట మేజర్ పంచాయితీకి అన్నా క్యాంటీన్ మంజూరు చేస్తామని, సీఎం హామి ఇచ్చారని,రేషన్ డిపోలో పంచధార ఇవ్వమని చంద్రబాబు (మిగతా 2లో)

## ప్రజా ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టు పరిపాలిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. ఆనందపురం ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో శుక్రవారం జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తమది ప్రజా ప్రభుత్వమని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. విపత్తు వచ్చినప్పుడు స్పందించిన తీరే ప్రభుత్వ పనితీరుకు ప్రామాణికమని, విజయవాడ వరదలు, విశాఖపట్నం హుద్ హుద్ సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు గుండెల్లో పెట్టుకునేలా చేసిందని తెలిపారు. ఈ రెండు సందర్భాల్లో కూడా చంద్రబాబు స్థానికంగా ఉండి, సాధారణ పరిస్థితులు నెలకొనే వరకూ చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. విజయవాడ వరదల్లో ముఖ్యమంత్రి పని తీరుకు 97 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. రైలు ప్రమాద స్థలాన్ని కూడా హెలికాప్టర్ ఎరియల్ సర్వే చేసిన గొప్పతనం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని ఎద్దేవా చేశారు. ప్రజా వ్యతిరేకత పనులతో అయిదేళ్లలో వైసీపీ 151 స్థానాల నుంచి 11 స్థానాలకు పడిపోయిందని తెలిపారు. నిరుద్యోగ యువత భవిష్యత్ కు భరోసా ఇచ్చేలా 16,347 పోస్టులలో మెగా డీఎస్సీ, పేదల ఆకలి తీర్చడానికి రూ.5 కే భోజనం అందించే అన్నా క్యాంటీన్లు, రూ.1,000 పెన్షన్ పెంపు, ప్రజలను భయభ్రాంతులను చేసిన ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు చేశామని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 సిలిండర్లు పథకాలు తొందర్లోనే అమలు చేస్తామని (మిగతా 2లో)



# 100 రోజుల్లో జరిగిన మంచిని ప్రజలకు తెలియ జేయడమే కార్యక్రమ లక్ష్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ఈ 100 రోజుల్లో చేసిన మంచిని, చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడమే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక 27వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం విశాఖ దక్షిణ శాసనసభ నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ అధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెహ్రూ బజారు వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత 100 రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రజావేదికను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీంతో పాటు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబానికి 100 రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా పింఛన్ల పెంపు, మెగా డిఎస్సీ ద్వారా జిల్లాలో 16వేలకు పైగా ఉద్యోగాల భర్తీ, ఇతర సంక్షేమ కార్యక్రమాలను ఈ కార్యక్రమం ద్వారా వివరించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇటీవల విజయవాడలో వచ్చిన వరదల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి 10 రోజుల పాటు అక్కడే ఉండి తీసుకున్న చర్యలు గురించి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమమని, అలాగే జిల్లాలోని 607 గ్రామ, వార్డు సచివాలయాల్లో కూడా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజాప్రతినిధుల సమన్వయం తో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, విజన్ గురించి ప్రజలందరికీ తెలిసేలా వివరించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కరును, కరపత్రాన్ని విడుదల చేశారు.

విశాఖ దక్షిణ శాసనసభ నియోజకవర్గ శాసనసభ్యులు సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఒక వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చూసుకుంటూ ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా నడుస్తున్న ప్రభుత్వం ఇదని కొనియాడారు. మెగా డిఎస్సీ ద్వారా జిల్లాలో 16,437 పోస్టులను విడుదల చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీనే జీతభత్యాలు చెల్లిస్తున్న ప్రభుత్వం ఇదని అన్నారు. అలాగే ల్యాండ్ టైటలింగ్ యాక్టును రద్దు చేసి రాష్ట్ర ప్రజల్లో మనోధైర్యాన్ని నింపిన వ్యక్తి మన ముఖ్యమంత్రి అని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రజలకు అనుగుణంగా ఎన్నో మంచి సంక్షేమ కార్యక్రమాలను చేసుకుంటూ, అద్భుతమైన పరిపాలనకు నాంధి పలికారని కితాబిచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ మాటను నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం, ఈ 100 రోజుల్లో చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వీఎంఆర్డిఏ సెక్రటరీ డి.కీర్తి, సీతంరాజు సుధాకర్, స్థానిక కార్పొరేటర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

శనివారం 21 -09-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, వర్షరుతువు
భాద్రపద మాసం

| | |
|---|---|
| తిథి | : బ. చవితి రా. 11.24 |
| నక్షత్రం | : అశ్విని ఉ. 08.01 |
| వర్జ్యం | : సా. 05.01 ల 06.31 |

## సాయిరాం అధినేత సత్యనారాయణకు ఘన నివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలోని హెూటల్ రంగానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సాయిరాం పార్లర్ అధినేత తాళ్లూరి సత్యనారాయణ మృతి హెూటల్స్ పారిశ్రామిక సంస్థలకు తీరనీ లోటని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, విశాఖ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు అన్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సత్య నారాయణ కుమారుడు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# 'మీకోసం'లో 126 ఫిర్యాదులు స్వీకరణ



**పాడేరు:** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, ఐ.టి.డి. ఏ పి. ఓ. వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ. బి. పద్మావతి సంయుక్తంగా వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 126 వినతులను స్వీకరించారు. రహదారుల నిర్మాణాలు, తాగునీటి సమస్యలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, అంగన్వాడీ కేంద్రాల మంజూరు, చెక్ డ్యాం నిర్మాణాల కోసం ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన సమయానికి ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ డిపార్టుమెంటులో 131, పంచాయతీ రాజ్ 21, గ్రామీణ నీటి సరఫరా విభాగం 12, గిరిజన సంక్షేమ శాఖలో 18 ఫిర్యాదులు అపరిష్కృతంగా ఉన్నాయని మిగిలిన శాఖలలో 1 లేదా 2 ఫిర్యాదులు ఉన్నాయని చెప్పారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు.

**ఫిర్యాదులు కొన్ని:**

ముంచంగిపుట్టు మండలం బరడ గ్రామానికి చెందిన జనం మోహన్ దాసు, బుంగా పుట్టు, లక్ష్మీపురం, బరడ పంచాయతీలకు చెందిన గిరిజనులకు ముంచంగి పుట్టు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలో సుమారు ఏడు వేల వరకు బ్యాంకు ఖాతాలు ఉన్నాయని, ఖాతాదారులకు అందుబాటులో దగ్గరగా ఉండేలా కస్టమర్ సర్వీసు ప్రొవైడర్ సెంటరును ఏర్పాటు చేయాలని కోరారు.

ముంచంగిపుట్టు మండలం దొరెల పంచాయతీ చివుకు చింత గ్రామస్తుడు అంబిడి వెంకట ప్రసాద్ పంపు ఆపరేటర్ ఉద్యోగం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు.

హుకుంపేట మండలం తాడి పుట్టు పంచాయతీ గడుగుపల్లి గ్రామస్తుడు ఎం. మహేష్ నాయుడు ములియా పుట్టు గ్రామంలో ఉన్న డి 5. 5 ఉద్యోగంలో నియమించాలని దరఖాస్తు అందజేసారు.

చింతపల్లి మండలం బలపం గ్రామస్తుడు బి. చిరంజీవి తన తండ్రి పేరు ఆన్లైన్లో కనబడటక పోవడంతో రైతు భరోసా అందడం లేదని దానిని సవరించాలని కోరారు.

అనంతగిరి మండలం కాకరపాడు గ్రామస్తులు కె. గురు మూర్తి తదితరులు ఎగువ శోభ నుండి కాకరపాడు గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

డుంబ్రిగుడ మండలం కొల్లాపుట్టు సర్పంచ్ పి.రామ్మూరి పంచాయతీ పరిధిలోని బొడ్లమామిడి, డెక్కపారు, వై. కొల్లాపుట్టు తదితర గ్రామాలకు చెక్ డ్యాంలను నిర్మించి సాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భవనాల శాఖ ఎస్ డిసి వి. వి. ఎస్. శర్మ, రహదారులు బాల సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి. వి. ఆర్. ఎం. రాజు, కె. వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా .జమాల్ భాషా, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు, సి.పి. ఓ. ఎస్. ఎస్. ఆర్.కె. పట్నాయక్ డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన.. 30 యూనిట్లు రక్తం సేకరణ



**పాడేరు :** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది.

దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వారోత్సవాల సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణానికి దానం చేసిన వారు అవుతారని దాతలు మరింతగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆకాంక్షించారు.

జిల్లాలో రక్తపు నిలువలను పెంచేందుకు అన్ని వర్గాల వారు కృషి చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి సహకరించాలని కోరారు.

రక్తదానం చేసిన వారిని ఆయన అభినందించారు.

ఈ రక్తదాన శిబిరంలో 30 యూనిట్లు రక్తాన్ని సేకరించారు.

ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభిమానులకు, బిజెపి నాయకులకు కళాశాల విద్యార్థులు పలువురు అభినందించారు.

ఈ కార్యక్రమంలో డా॥ రాజీవ్, రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ లోహితస్, హర్ష, సభ్యులు గౌరీ శంకర్, బీజేపీ నాయకులు ఉమామహేశ్వరరావు, పాంగి రాజారావు, శాంతకుమారి, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## గీతా ప్రసార సమితి వ్యవస్థాపకులు స్వర్గీయ వై.కృష్ణమూర్తి సంతాప సభ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గీతా ప్రసార సమితి వ్యవస్థాపకులు స్వర్గీయ ఎండూరి. కృష్ణమూర్తి సంతాప సభ కార్యక్రమాన్ని వివేకానంద సంస్థ వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువ నాయకులు ద్రోణం రాజు శ్రీవత్సవ, మట్టపల్లి హనుమంతరావు పాల్గొని, కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎందరికో భగవద్గీత అధ్యాయం చేయి ముఖ్యంగా విద్యార్థులకు భగవద్గీత అధ్యాయం చేయించి, పురాణ ఇతిహాసాల పై అవగాహన కల్పించి, ఎంతోమందిని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దారు. ఇటువంటి మహా వ్యక్తిని కోల్పోవడం మనకి తీరని లోటు అని, చాలా బాధాకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గీతా భవన్ సభ్యులు, వివేకానంద సంస్థ సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త, కృష్ణారావు కోదండరావ్ స్వామి, పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### సాధ్యం కానీ ధరలకు నెయ్యి కాంట్రాక్ట్ కాంట్రాక్టర్‌పై న్యాయపరమైన చర్యలు: టీటీడీ ఈవో

320 రూపాయలకు కల్తీ నెయ్యి మాత్రమే వస్తుందని అర్థమయిందని, గుజరాత్‌లోని NDDB కాఫ్ ల్యాబ్‌కు శాంపిల్స్ పంపించామని ఆయన అన్నారు. శాంపిల్స్ పరీక్షల్లో 90శాతానికి పైగా క్వాలిటీ ఉండాల్సిన నెయ్యి 20శాతం కూడా క్వాలిటీ లేదని తేలిందన్నారు టీటీడీ ఈవో. సోయా, సన్‌ఫ్లవర్ సహా అనేక ఆయిల్స్ మిక్స్ అయ్యాయని, పిగ్ స్కిన్ ఫ్యాట్, అనిమల్ ఫ్యాట్స్ కూడా నెయ్యిలో ఉన్నట్టలు తేలిందన్నారు. దీంతో సరఫరాదారుడిని వెంటనే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామని, న్యాయపరమైన చర్యలు కూడా తీసుకుంటున్నామని శ్యామల రావు స్పష్టం చేశారు.

తిరుమల శ్రీవారికి పెట్టే నైవేద్యంలో మే నుంచి మార్పులు చేశామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. గతంలో ఆర్గానిక్ ఆవు నెయ్యి, బియ్యం, బెల్లం ఓ సంస్థ నుంచి తీసుకున్నారని వాటి వల్ల ప్రసాదం నాణ్యత తగ్గిందని ఫిర్యాదులు వచ్చాయన్నారు. దీంతో నిపుణుల కమిటీ ద్వారా పరీక్షలు చేయిస్తున్నామని శ్యామలరావు అన్నారు. ప్రస్తుతం నైవేద్యానికి వాడుతున్న సేంద్రీయ పదార్థాలను కూడా తాత్కాలికంగా నిలిపివేశామని ఆయన అన్నారు. కల్తీ పరీక్ష కోసం బయటకు పంపడం టీటీడీ చరిత్రలో ఇదే తొలిసారి అని ఈవో శ్యామలరావు స్పష్టం చేశారు.

### కాంగ్రెస్ తెలంగాణ రైతులను మోసం చేసింది: మహారాష్ట్రలో ప్రధాని మోదీ

విగ్రహాన్ని పోలీస్ వ్యాన్‌లో పెట్టారని ధ్వజమెత్తారు. గణపతి బప్పాకు జరిగిన అన్యాయంపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాట్లాడటం లేదని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే అబద్ధాలు అని, మహారాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులను నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వకూడదన్నారు.

### జీవీఎంసీ స్థాయి సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 124 అంశాలతో కూడిన అజెండాను పొందుపరచగా, వాటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించిన పిదప 2 అంశాలు రద్దు పరచడమైనదని, 35 అంశాలు వాయిదా వేయడమైనదని, మిగిలిన 84 అంశాలు సభ్యులు ఆమోదించడమైనదని ఆమె తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన సుమారు రూ.13.18 కోట్లు, ప్రజారోగ్య విభాగానికి సుమారు రూ.2.26 కోట్ల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని చైర్ పర్సన్ తెలిపారు.

ఈ సమావేశంలో జీవీఎంసీ కార్యదర్శి ఎం.వి.డి ఫణి రామ్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసు దేవ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీర్లు దిలీప్, రత్నాకర్ రెడ్డి, సహాయక వైద్యాధికారులు డాక్టర్లు కిషోర్, కిరణ్ కుమార్, కృష్ణంరాజు, సునీల్, ఉప కార్యనిర్వహక ఇంజనీర్లు వంశీ, వెంకటేశ్వరరావు, మాధవరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### బాల్య వివాహాలను అరికట్టేందుకు సమష్టి కృషి అవసరం

బంగారు భవిష్యత్తు అందించేందు అందరూ సమష్టి కృషి చేయాలని హితవు పలికారు. 15 - 18 ఏళ్ల వయసు లోపు ఉన్న పిల్లలు మన రాష్ట్రంలో 10 శాతం వరకు ఉన్నారని, వారిలో 5 శాతం ఉన్న బాలికలు చదువుకు దూరం అవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. చదువు మధ్యలోనే విడిచిపెడుతున్న బాలికలు బాల్య వివాహాలను చేసుకుంటూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వాటి వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని, బరువు తక్కువ, అంగవైకల్యం కలిగిన పిల్లలు పుడుతున్నారని గుర్తు చేశారు. ఇదంతా మారాలంటే మహిళలు ధైర్యంగా నిర్వహణ రంగాల్లోకి అడుగు పెట్టాలని, ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేసే స్థాయికి చేరుకోవాలని హితవు పలికారు. చదువుకు, ఆర్థిక అభ్యున్నతికి, సాధికారతకు, స్వయం ఉపాధికి ప్రాధాన్యత ఇచ్చి ముందుకు సాగాలని సూచించారు. ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లి ఇప్పుడున్న పరిస్థితులను మార్చాలన్నారు. ఈ క్రమంలో బాల్య వివాహాలు, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, ఫోన్ ప్రభావం, సహజీవన విధానం, టీనేజి ప్రెగ్నెన్సీ, అనుబంధాలు ఆప్యాయతలు, మారుతున్న పరిస్థితులు, మానసిక స్థితిగతులు, స్కూల్స్ డ్రాపౌట్ రేటు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి అందరి నుంచీ సలహాలు, సూచనలు స్వీకరించారు.

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ రీజనల్ వర్క్ షాప్ లో వివిధ జిల్లా నుంచి ఐసీడీఎస్ పీడీలు, సీడీపీవోలు, ఏసీడీపీవోలు, నోడల్ అధికారులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### అట్టహాసంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

ఆదేశించారని తెలిపారు.

గత ప్రభుత్వంలో పంచాయితీలను భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామ పంచాయితీలకు పూర్వ వైభవం తీసుకువస్తున్నామని స్పష్టం చేసారు. ప్రతీ గ్రామంలో సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని, సోమవారం ఫిర్యాదుల బాక్సులు ప్రారంభిస్తామని తెలిపారు.

కూటమి ప్రభుత్వం-ప్రజా ప్రభుత్వమని, ప్రతి పౌరుడు గౌరవంగా జీవించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. విజయవాడ వరదలలో 74 సంవత్సరాల వయస్సులో చంద్రబాబు నాయుడు గారు ఎంతో కష్టపడ్డారని, ప్రజల కోసం నిత్యం ఆలోచించే నాయకుడు చంద్రబాబు అన్నారు.

గత ప్రభుత్వం గ్రామ వాలంటీర్లను 2023 తర్వాత రెన్యువల్ చేయలేదని, మొన్న క్యాబినెట్ లో చర్చ జరిగిందని, త్వరలోనే గ్రామ వాలంటీర్లకు న్యాయం చేస్తామని చెప్పారు.

ఎన్డియే కూటమి ప్రభుత్వం వందరోజులు పూరైన సందర్భంగా నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి నివాసం వద్ద హెూం మంత్రి వంగలపూడి అనిత కేక్ కట్ చేసి,శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

### ప్రజా ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించండి

ప్రకటించారు. ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల్లోని 64 పంచాయతీలను జీవీఎంసీలో విలీనం చేయనున్నామని, భీమిలి పట్టణంలోని మూడు ప్రధాన రోడ్లను విస్తరించనున్నట్టు వెల్లడించారు. భీమిలి అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, కె.రామానాయుడు, జ.సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం అందరి బాధ్యత ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అది అందరి బాధ్యతని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ప్రారంభమైన స్వచ్ఛత కార్యక్రమం గాంధీ జయంతి వరకు కొనసాగుతుందని ఎమ్మెల్యే అన్నారు .పార్వతీపురం పట్టణం గణేష్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు పరిసరాల శుభ్రత మొక్కలు నాటడం తదితర పనులు నిత్యం చేయడం వల్ల ఆరోగ్యకరమైన పరిసరాలు తయారు అవుతాయని ఎమ్మెల్యే అన్నారు. మొక్కలు పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బార్నాలసీతారాం, కౌన్సిలర్స్ కోరాడ నారాయణరావు, బడే గౌరు నాయుడు, జనసేన నాయకులు చందక అనిల్ ,మున్సిపల్ చైర్పర్సన్ గౌరీశ్వరి కమిషనర్ శ్రీనివాసరావు, తెదేపా, భాజపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 21-09-2024

# ఆశీర్వచనం.!

ఆశీర్వచనం ఎందుకు చేస్తారు..?
ఆశీర్వచనానికీ, అక్షింతలకీ ఏమిటి సంబంధం??
పసుపుతో కలిపిన బియ్యమే ఎందుకు చల్లాలి???

భారతీయ సంస్కృతిలో ఆశీర్వచనానికి చాలా విలువ వుంది. అనేక సందర్భాలలో చిన్నవారిని పెద్దవారు ఆశీర్వదిస్తారు.

విద్యార్థులను విద్యా ప్రాప్తిరస్తు అని,
పెళ్ళయిన ఆడవారిని దీర్ఘ సుమంగళీభవ అని,
పురుషులని దీర్ఘాయుష్మాన్ భవ వగైరా సమయానికి తగ్గట్లు వుంటాయి ఆ దీవెనలు.

యజ్ఞయాగాదులు చేసేటప్పుడు, వేదోక్తంగా జరిగే కార్యక్రమాలలో అక్కడ పండితులు గో బ్రాహ్మణో శుభంభవతు, లోకాస్సమస్త సుఖినోభవంతు%ాా% అనే ఆశీర్వచనంతో

దేశంలో రాజు న్యాయంగా, ధర్మంగా పరిపాలించాలనీ, దేశం సుభిక్షంగా వుండాలనీ,

గోవులు, బ్రాహ్మణులు, ప్రజలందరూ సుఖంగా వుండాలనీ, దేశంలో సకాలంలో వర్షాలు కురిసి దేశం సుభిక్షంగా వుండాలనీ,

పిల్లలు లేనివారికి పిల్లలు కలగాలనీ, వున్నవారికి వంశాభివృద్ధి చేసే మనవలు కలగాలనీ, ధనం లేని వారికి సంపదలు కలగాలనీ, వగైరా సమాజంలో అందరి శ్రేయస్సు కోరుతూ ఆశీర్వచనం చేస్తారు.

అయితే ఈ ఆశీర్వచనాలకి ప్రభావం వుందా?
అవి ఫలిస్తాయా?
తప్పకుండా ఫలిస్తాయి.

సత్పథంలో నడిచే వారికి సత్పురుషులు చేసిన ఆశీర్వచనాలు తప్పక ఫలిస్తాయి.

ఈ ఆశీర్వచనాల వల్ల జాతకంలో వుండే దోషాలు తొలుగుతాయి, అకాల మృత్యు దోషాలు తొలుగుతాయి. అంతేకాదు, పూర్వ జన్మ పాపాలు కూడా నాశనమవుతాయంటారు.

గురువులు, సిద్ధులు, యోగులు, వేద పండితులు, మనకన్నా చిన్నవారైనా వారి కాళ్ళకి నమస్కరించి వారి ఆశీర్వచనం తీసుకోవచ్చు. అక్కడ మనం నమస్కరించేది వారి వయసుకి కాదు - వారి విద్వత్తుకు, వారిలోని సరస్వతికి. . .

'అక్షింతల సంకేతం':

సాధారణంగా శిశువు జన్మించినప్పుడు పురిటి స్నానం రోజునుంచీ ప్రతి శుభసందర్భం లోనూ ఆశీర్వదించినప్పుడు తలమీద అక్షింతలు జల్లుతారు.

ఆశీర్వచనానికీ, అక్షింతలకీ ఏమిటి సంబంధం? అక్షింతలే ఎందుకు చల్లాలి వేరే ధాన్యాలు వున్నాయికదా వాటిని చల్లవచ్చుకదా?

మరి పసుపుతో కలిపిన బియ్యమే ఎందుకు చల్లాలి?

బియ్యం చంద్రుడికి కారకం. చంద్రుడు మనస్సుకి కారకుడు. అంటే మనస్ఫూర్తిగా ఇచ్చే ఆశీర్వచనానికి చిహ్నామన్నమాట.

బియ్యంలో కలిపే పసుపు గురువుకి కారకం. గురువు శుభ గ్రహం. ఆయనకి సంకేతంగా, శుభానికి సంకేతంగా పసుపు రంగు కలిపిన అక్షింతలను మంత్రపూర్వకంగా తలమీద చల్లుతారు.

మంత్రం అంటే క్షయం లేనటువంటిది. అకారం నుంచి క్షకారం దాకా వున్న అక్షరాలతో, బీజాక్షరాలతో కూడిన మంత్రానికి శక్తి వుంటుంది. మంత్రాన్ని చదివేటప్పుడి చేతితో పట్టుకున్న అక్షింతలకి కూడా ఆ శక్తి వస్తుంది. క్షయంలేని మంత్రాలను, క్షయంలేని అక్షింతలు పట్టుకుని చదివి, అవి ఎవరి తలపై వేస్తారో వారుకూడా క్షయం లేకుండా అభివృద్ధి చెందాలని ఆశీర్వదిస్తారు. ఆలాంటి ఆశీర్వచనానికి శక్తి వుంటుంది.

మన పూజలు, శుభ సందర్భాల్లో అక్షింతలకు ఏంతో ప్రాధాన్యత ఉంది. అక్షింతల్ని సంస్కృతంలో అక్షతలు అంటారు. ఏ పూజ చేసినా దేవుని వద్ద అక్షింతలు ఉంచి మధ్యమధ్యలో "అక్షతాన్ సమర్పయామి" అంటూ భక్తిగా అక్షతలు జల్లడం హిందూ సంప్రదాయం. పెళ్ళిళ్ళు, పేరంటాలలో వధూవరులపై అక్షతలు జల్లి ఆశీర్వదిస్తారు. ఉయ్యాల, పుట్టినరోజు లాంటి అనేక వేడుకల్లోనూ అక్షింతలు తలపై జల్లి ఆశీర్వచనాలు పలుకుతారు.

మంత్రించిన అక్షతలు తలపై జల్లి ఆశీర్వదించినట్లయితే, శుభం చేకూరుతుందని, చెడు ఫలితాలు, దోషాలు అంటకుండా ఉంటాయని పెద్దలు చెప్తారు. కేవలం పెళ్ళిళ్ళు, శుభకార్యాల్లోనే కాదు, అశుభ కార్యాల్లో కూడా అక్షతలు ఉపయోగించే సంప్రదాయం ఉంది.

బియ్యంలో తగినంత పసుపు, చిటికెడు కుంకుమ, తడిచీ తడవనట్లు కొన్ని నీళ్ళు, నాలుగు చుక్కలు నూనె వేసి అక్షతలను తయారుచేస్తారు. ఒకవేళ మంత్రించిన పసుపు లేదా కుంకుమలను వేసి తయారుచేసినట్లయితే ఆ అక్షతలు మరీ పవిత్రమైనవి.

# సంక్షోభంలోనూ సంక్షేమం అందించి పేదలకు అండగా కూటమి ప్రభుత్వం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సంక్షోభంలోనూ సంక్షేమం అందించి పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు పార్వతీపురం మండలం ములగ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని కలిసి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర పరిస్థితులు వారికి వివరించారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అయింది సందర్భముగా అందరిని కలుసుకొని కష్టసుఖాలు తెలుసుకోవాలని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అందర్నీ కలుస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. పెన్షన్లు వస్తున్నాయా జీవన పరిస్థితి ఎలా ఉంది వ్యవసాయం కులవృత్తుల వారు ఎలా ఉన్నారు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు ప్రతి పేదవానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని సంక్షోభంలోనూ అనేక సంక్షేమ పథకాల అమలు చేసి ప్రజలకు అండగా చంద్రబాబు నాయుడు నిలిచారని ఎమ్మెల్యే వివరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రివర్యులు అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో చాలా మేర తాగునీరు ఉండేది కాదని చంద్రబాబు నాయుడు అప్పట్లో గిరిజన ప్రాంతాలకు తాగునీరు సౌకర్యం కల్పించారని కిలారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమములో పాల్గొన్న ప్రజలను కలిసి వారి కష్టకాలు అడిగి తెలుసుకున్నారు గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు పాలన రాష్ట్ర అభివృద్ధి ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో తీసుకుంటూ నిర్ణయాలు 100 రోజుల్లో సాధించిన అభివృద్ధి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేపాల్ లో సాధించి పథకాలు తో వచ్చిన కృష్ణ కుమారికి ఘన సన్మానం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సనాతన యోగా సత్సంగం విశాఖపట్నం నుండి ఇటీవల నేపాల్ లో జరిగిన ఎస్‌బికెఎఫ్ అంతర్జాతీయ గేమ్స్ 2024 పోటీలో పాల్గొన్న కృష్ణ కుమారి గారు రెండు బంగారు, ఒక రజిత పతకం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భం గా ఆమెకు శివాజీ పార్క్ లో యోగా సంస్థ సభ్యులందరూ ఘన సన్మానం చేశారు.

ఈ పోటీల్లో 55 సంవత్సరాల వయస్సులో 5 కి.మీ పరుగు పందెం 5 కి.మీ నడక పందెం లోనూ ఒక్కో బంగారు పతకం కైవసం చేసుకున్నారు అలాగే 1500 మీటర్ల పరుగు లో రజిత పతకం సాధించి భారత దేశ త్రివర్ణ పతాకాన్ని నేపాల్ గగన వీధుల్లో ఎగురవేశారు. సనాతన యోగా కేంద్రం కు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చారు అని సంస్థ అధ్యక్షులు గుంట ధర్మారావు అన్నారు.

కృష్ణ కుమారి యోగాలో మరియు నడకలో మెలుకువలు నేర్చుకొని అకుంఠిత దీక్షతో సాధన చేస్తూ పరుగు లో పట్టు సాధించారు. దేశంలోనీ అనేక రాష్ట్రాలలో నిర్వహించిన గేమ్స్‌లో అనేక పథకాలు బహుమతులు సాధించారు. ఎంతోమంది ప్రశంసలు అందుకున్నారు అని ధర్మా రావు



ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామకృష్ణ, ట్రెజరర్ సి.హెచ్.శ్రీవాస్,వైస్ ప్రెసిడెంట్ బి.అప్పారావు, జెటి. సెక్రటరీ జి. శ్రీనివాస్ రావు,సభ్యులు రాజు, రామారావు, చిన్నబాబు, రాజగోపాల్ మణి, భానుమతి, మోహనరావు, ఈశ్వర్, ధనలక్ష్మి, రాజేశ్వరి, అలివేలు, మమత, భాషీర్మ్ వగైరాలు పాల్గొన్నారు.

# జిల్లాలో ముగిసిన రాష్ట్ర గవర్నర్ పర్యటన

## ఘనంగా వీడ్కోలు పలికిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు,అధికారులు






**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ విశాఖ జిల్లాలో రెండు రోజుల పర్యటన శుక్రవారంతో ముగిసింది. ఏయూలో ఏర్పాటుచేసిన దివ్య కళా మేళా ప్రారంభోత్సవం కోసం గురువారం రాష్ట్ర గవర్నర్ జిల్లాకు విచ్చేసిన సంగతి విదితమే. పర్యటన ముగియడంతో విశాఖ విమానాశ్రయంలో శుక్రవారం సాయంత్రం ఆయనకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

ఈ వీడ్కోలు కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి, జీవిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, పోలీస్, ఎయిర్ పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులతో మాట్లాడి... మంజూరైన ప్రతి ఇల్లునూ కట్టించి తీరాల్సిందే



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పేదల సొంతింటి కలను నెరవేర్చటంలో భాగస్వామ్యం అవుతూ.. మంజూరైన ప్రతి ఇల్లునూ అధికారులు దగ్గరుండి కట్టించాలని, గుత్తేదార్లకు, లబ్ధిదారులకు సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె. విశ్వనాథన్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం జీవీఎంసీ మీటింగు హాలులో సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన నిర్మాణాల ప్రగతిని తెలుసుకున్న ఆయన మరిన్ని ఫలితాలు సాధించాలని నిర్దేశించారు. సాంకేతిక సమస్యలను అధిగమించి నిర్మాణాల్లో జోరు పెంచాలని విశాఖపట్టణం జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు.

**ఒక్కసారి లబ్ధిపొందిన వారికి మరొక్క అవకాశం ఉండదు**

సమావేశంలో భాగంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 1.0 పథకంలో భాగంగా లబ్ధిపొందిన వారికి మరొక్క గృహ సంబంధిత పథకంలో అవకాశం రాదని రాజాబాబు స్పష్టం చేశారు. పీఎం ఆవాస్ యోజన 2.0 నేపథ్యంలో కొంతమంది లబ్ధిదారులు పునరాలోచనలో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 1.0లో లబ్ధి పొందిన వారికి 2.0లో అవకాశం రాదని, మార్పులు చేర్పులు ఉండబోవని తేల్చిచెప్పారు. దీనిపై లబ్ధిదారులకు క్షేత్రస్థాయి అధికారులు క్షుణ్ణంగా విడమరిచి చెప్పాలని, ఇప్పుడు మంజూరైన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకునేలా ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఒప్పించాలన్నారు. నిధులు పుష్కలంగా ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకునేందుకు అందరూ చొరవ చూపాలన్నారు. పెండింగ్ బిల్లులేమైనా ఉంటే నివేదించాలని, వారం రోజుల్లో పరిష్కరిస్తానని గృహ నిర్మాణ శాఖ ఎండీ చెప్పారు. మన ఇల్లు.. మన గౌరవం కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేసి లబ్ధిదారులను ఉత్సాహంగా భాగస్వామ్యం చేయాలని సూచించారు.

**సమన్వయ కృషితో మెరుగైన ఫలితాలు సాధిస్తాం : జిల్లా కలెక్టర్**

జిల్లాలో జరిగిన ఇళ్ల నిర్మాణాల ప్రగతిని గృహ నిర్మాణ శాఖ ఎండీకి వివరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ 100 రోజుల ప్రణాళికకు అనుగుణంగా అందరం సమన్వయంతో పని చేస్తామని, ఇళ్ల నిర్మాణాల్లో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తామని చెప్పారు. లేఅవుట్లలో ఉన్న సాంకేతిక సమస్యలను అధిగమించి ముందుకెళ్లామని, కనీస వసతులను కల్పిస్తూ లబ్ధిదారులకు సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా జిల్లాలోని పరిస్థితిపై సమీక్షించిన కలెక్టర్ అధికారులు, గుత్తేదార్లతో ప్రత్యేకంగా మాట్లాడి నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. రోజుకు 80 నుంచి 100 ఇళ్లకు సంబంధించి స్టేజ్ అప్డేషన్ జరగాలని నిర్దేశించారు. స్థానికంగా ఉన్న సమస్యల తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జియో ట్యాగింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి.. లబ్ధిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించి ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ డి. అఖిల, విశాఖ, భీమిలి, పెందుర్తి ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, శేషశైలజ, ఇతర విభాగాల అధికారులు, గుత్తేదార్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ స్టూడియోలో అక్కినేని విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన సురేంద్ర



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మహానటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వరావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాదులో అన్నపూర్ణ స్టూడియోలో అక్కినేని నాగేశ్వరావు విగ్రహానికి అక్కినేని అభిమానుల సమక్షంలో అక్కినేని సీనియర్ ఫ్యాన్స్ మళ్ళ సురేంద్ర ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కినేని అమలని కలుసుకొని నాగార్జున ఫ్యాన్స్ పేరు మీద చేపడుతున్న కార్యక్రమాలు వివరించి అక్కినేని నాగార్జున చిత్రపటాన్ని అమలకి అందజేశారు

ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో అనేక చోట్ల రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారని అక్కినేని నాగేశ్వరావు గారు నటించిన ఆణిముత్యాలు లాంటి చిత్రాలు థియేటర్లో ప్రదర్శిస్తున్నారని, అక్కినేని నటించిన చిత్రాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ ప్రసాద్, మీసాల రాము, రాము యాదవ్, శంకర్రావు,కోరాడ వెంకట్రావు, ఎస్. భానుచందర్ (అఖి), ఎస్ రాజు, బుజ్జి, దేవ, సాయి, కృష్ణ, మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు పవిత్రతను గత ప్రభుత్వం దెబ్బతీసింది : విశాఖ ఎంపి శ్రీభరత్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తిరుమల లడ్డూల నాణ్యతపై తీవ్రమైన ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, విశాఖపట్నం ఎంపి శ్రీభరత్ గారు ఆందోళన వ్యక్తం చేస్తూ, తిరుమల పవిత్రత ను వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసింది అని పేర్కొన్నారు.

"నేషనల్ డైరీ రిపోర్ట్ ఆధారంగా ఐదు వేర్వేరు పరీక్షలు చేయగా, లడ్డూల్లో స్వచ్ఛమైన నెయ్యి కాకుండా పామాయిల్ మరియు ఇతర నూనెలు వాడినట్లు తేలింది. ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విషయం," అని శ్రీభరత్ పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో నందిని సంస్థ ద్వారా లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యి సరఫరా చేయడాన్ని అడ్డుకోవడం ఈ పరిస్థితికి దారితీసిందని ఆయన ఆరోపించారు. " వైసిపి ప్రభుత్వం పెద్దలు దీనిపై సమాధానం చెప్పాలి. ఇది చాలా దురదృష్టకర పరిణామం. సీబీఐ విచారణ జరిపితే నిజాలు బయటకు వస్తాయి," అని ఆయన చెప్పారు.

ప్రభుత్వ మార్పు అనంతరం ఈ విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో కేవలం తప్పులు చేయడమే కాదు, ఆ తప్పులను దాచిపెట్టే ప్రయత్నాలు కూడా జరిగాయని విమర్శించారు. "తిరుపతి తరహా ఘటనలతో మిగిలిన ఆలయాల్లో కూడా పరిక్షలు జరపాల్సిన పరిస్థితి ఉంది," అని శ్రీభరత్ వ్యాఖ్యానించారు.

# వైసీపీని రద్దు చేయాలని ఎన్నికల కమిషన్ ను కోరతాం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తికి రాజకీయాల్లో కొనసాగే నైతిక హక్కు లేదని, వైసీపీని రద్దు చేస్తే దేశానికి మంచిదని ఎలక్షన్ కమిషన్ ను కోరనున్నట్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆనందపురంలో శుక్రవారం జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి పవిత్ర ప్రసాదమైన లడ్డులో జంతువు కొవ్వు అవశేషాలున్నట్టు తేలడంతో హిందూ సమాజం నివ్వెర పోయిందన్నారు. విజయవాడ వరదలు మానవ సృష్టిగా అభివర్ణిస్తూ చంద్రబాబుపై తప్పుడు ప్రచారం చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఒంటెద్దు పోకడలు నచ్చక ఎంతో సన్నిహితంగా ఉన్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి లాంటి వారు కూడా వైసీపీని వీడుతున్నారని పేర్కొన్నారు. వైసీపీలో జగన్మోహన్ రెడ్డి ఏకాకిగా మిగిలిపోనున్నారని చెప్పారు. ప్రజా తీర్పును విశ్లేషించుకుని ముందుకు వెళ్లకపోతే వైసీపీ వచ్చే ఎన్నికల్లో సున్నా ఫలితాన్ని నమోదు చేయడం ఖాయమన్నారు. సాక్షి పత్రికకు రూ.650 కోట్లు దోచిపెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని జగన్ తీరుపై మండిపడ్డారు.

# వరద బాధితుల సహాయంలో మేము సైతం అంటున్న విద్యార్థులు

**విజయనగరం:** జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు మేము సైతం వరద బాధితుల సహాయానికి సిద్ధంగా వున్నామంటూ తమకు తోచిన సహాయాన్ని అందిస్తున్నారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం తాము సేకరించిన విరాళాల మొత్తాన్ని పలు పాఠశాలల విద్యార్థులు శుక్రవారం జిల్లా కలెక్టర్ డా॥ బి.ఆర్.అంబేద్కర్‌కు కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. గంట్యాడ మండలం లక్కిడాంకు చెందిన జెడ్పీ హైస్కూలు భారత్ స్కౌట్స్ అండ్ గౌడ్స్ కలసి వరద బాధితుల సహాయార్థం రూ.14,091 అందజేశారు. జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమకుమార్, తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలసి ఈ మేరకు చెక్కును కలెక్టర్‌కు అందించారు. జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు.

# ఆయుర్వేదంలో త్రిఫల దివ్యౌషధం

మన అలవాట్లు, తినే ఆహారంపైనే ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం మారిన జీవనశైలిలో చాలా మంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఒకప్పుడు కేవలం వృద్ధులకే ఈ ఇబ్బందులు ఉండేవి. ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా 8 నుంచి 80 సంవత్సరాల వరకు అన్ని వయసుల వారు వ్యాధుల బారిన పడుతున్నారు.

**- కొలెస్ట్రాల్ కంట్రోల్**

అధిక చెడు కొలెస్ట్రాల్ గుండెపోటు, స్ట్రోక్ సహా తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది. త్రిఫల చెడు కొలెస్ట్రాల్ లెవల్స్‌ని నియంత్రించడంలో సహాయపడుతుంది. వీటిలోని యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ శరీరం నుంచి హానికరమైన కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది.

**- కండరాలు, ఎముకలకు బలం**



తరచూ వైద్యులను సంప్రదిస్తున్నా ఆశించిన స్థాయిలో ఉపశమనం లభించడం లేదని చాలా మంది చెబుతుంటారు. మీరు ఈ జాబితాలో ఉంటే ఆందోళన పడాల్సిన అవసరం లేదు. .

**అదే త్రిఫల చూర్ణం.** ఉసిరి, కరక్కాయ, తానికాయలతో దీన్ని తయారు చేస్తారు. ఈ చూర్ణాన్ని ఆయుర్వేద వైద్యంలో వివిధ రోగాల నివారణకు ఉపయోగిస్తారు.

**త్రిఫల ప్రయోజనాలు**

ఆయుర్వేద గ్రంథాల ప్రకారం, త్రిఫల వివిధ ఆరోగ్య సమస్యలను సమర్థంగా దూరం చేస్తుంది. ఉసిరి, కరక్కాయ, తానికాయలను ఎండబెట్టి, పొడి చేసి, త్రిఫల చూర్ణం తయారు చేస్తారు. దీన్ని నీటి కలిపి తాగితే శరీరం డిటాక్స్‌పై అవుతుంది.

**త్రిఫల ఏ వ్యాధులను దూరం చేస్తుంది?**

**- రక్త ప్రసరణ**

వివిధ రకాల టాక్సిన్స్ రక్త ప్రసరణకు అటంకం కలిగిస్తాయి. త్రిఫల రక్తం నుంచి ఈ మలినాలను తొలగిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, వివిధ వ్యాధుల నుంచి రక్షిస్తుంది.

**- బరువు తగ్గడం**

చాలా మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. ఈ మూడు పండ్లు కొవ్వును కరిగిస్తాయి, బరువును నియంత్రిస్తాయి.

నొప్పులు, ఎముకల బలహీనతతో బాధపడుతున్న వారికి త్రిఫల మేలు చేస్తుంది. తరచూ త్రిఫల తీసుకోవడం వల్ల కండరాలు బలోపేతం అవుతాయి. ఎముకలను దృఢంగా చేస్తుంది. వివిధ రకాల నొప్పులను తగ్గిస్తుంది.

**- జీర్ణ సమస్యలు**

త్రిఫల పేగు కదలికలను మెరుగు పరుస్తుంది. జీర్ణ సమస్యలకు చెక్ పెడుతుంది. మల బద్ధకం, అజీర్తి వంటి సమస్యలను దూరం చేస్తుంది.

**- కంటి ఆరోగ్యం**

ఎక్కువ ఫోన్, కంప్యూటర్ వాడకం కళ్లకు హాని కలుగుతుంది. త్రిఫల కంటి ఆరోగ్యానికి సపోర్ట్ చేస్తుంది. కంటిశుక్లం, గ్లాకోమా, కార్నియల్ డిస్ట్రోఫీ, కండ్లకలక వంటి సమస్యలను నివారిస్తుంది.

**త్రిఫల ఎలా వాడాలి?**

ఆయుర్వేద దుకాణాల్లో త్రిఫల చూర్ణం దొరుకుతుంది. ఇది మాత్రల రూపంలో కూడా లభ్యమవుతుంది. త్రిఫల చూర్ణాన్ని రాత్రిపూట పాలు లేదా నీటిలో కలిపి తాగవచ్చు. అవసరమైతే దీంట్లో కాస్త తేనె కలపవచ్చు. ఉసిరి, కరక్కాయ, తానికాయల పొడిని సమంగా తీసుకొని నీళ్లు లేదా పాలలో కలిపి తాగినా ఆరోగ్యానికి మంచిది. అయితే వీటిని వాడే ముందు, మీ శరీరానికి ఎంత ప్రభావవంతంగా ఉంటుందో తెలుసుకోవడం మంచిది.


# పని చేస్తుంటే నిద్ర వస్తోందా?

ఆఫీసులో, పని చేస్తున్న ప్రదేశాల్లో నిద్ర రావడం సహజం. ఈ రోజుల్లో అందరూ ఉరుకుల పరుగుల బిజీ లైఫ్‌స్టైల్ కలిగి వుంటున్నారు. అందువల్ల కంటి నిండా నిద్ర పోయే ఛాన్స్ కూడా దక్కట్లేదు. రోజుకు 8 గంటలైనా నిద్రపోవాలి. చాలా మంది 6 గంటలే నిద్రపోతున్నారు. అలాంటి వారికి పనిచేసే చోట నిద్ర వచ్చే ఛాన్స్ ఉంటుంది. వారు దూరంగా ఉండాల్సిన 5 రకాల ఆహారాలేంటో తెలుసుకుందాం.



చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తిన్న ఆహారాన్నే.. మధ్యాహ్నం లంచ్ కోసం కూడా ప్రిపేర్ చేసుకుంటారు. ఇలా ఒకే రకమైన ఆహారాన్ని ఉదయం, మధ్యాహ్నం కూడా తింటే, నిద్ర వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అప్పుడు పనిపై ఫోకస్ పెట్టలేరు. డెస్కుపై కూర్చున్న పావుగంటకే నిద్రలోకి జారుకోగలరు. ఆఫీస్ వర్క్ చేసేవారు ఈ విషయంలో చాలా జాగ్రత్త తీసుకోవాలి.

ఫ్రై చేసిన ఆహారాలను వీలైనంత దూరం పెట్టాలి. ఇవి రుచికరంగా ఉంటాయి కానీ.. అరిగేందుకు ఎక్కువ టైమ్ తీసుకుంటాయి. అరిగే సమయంలో బ్రెయిన్ మొద్దుబారుతుంది. అందువల్ల నిద్ర వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కేకులు, కుకీలు, బేకరీ ఐటెమ్స్, స్వీట్ బ్రెడ్ వంటివి నిద్ర తెప్పించగలవు. మీరు యాక్టివ్‌గా ఉండాలంటే, వీటిని వదులుకోవాలి.



అన్నంలో పిండి పదార్థం ఉంటుంది. ఇది గ్లూకోజ్‌గా మారుతుంది. ఫలితంగా ఇన్సులిన్ రిలీజ్ అయ్యేలా చేస్తుంది. అప్పుడు బాడీలో సెరెటోనిన్, మెలటోనిన్ స్థాయిలు పెరుగుతాయి. ఈ రెండు హార్మోన్లు.. బాడీకి రెస్ట్ ఇచ్చి, నిద్ర వచ్చేలా చేస్తాయి. అందుకే చాలా మంది లంచ్ తర్వాత నిద్రలోకి జారుకుంటారు. రైస్‌తోపాటూ.. ఓట్స్, టమాటాలు, పుట్టగొడుగులు, పిస్తా, గుడ్లు ఇవన్నీ నిద్ర తెప్పించగలవు.

ప్రోటీన్స్ ఎక్కువగా ఉండే పాలు, పాలకూర, గింజలు, సోయా ఉత్పత్తులు, చికెన్ వంటి వాటికి పని ప్రదేశంలో దూరంగా ఉండాలి. లేదంటే.. మైండ్ మత్తుగా మారి.. మైకం కమ్మేస్తుంది. ఈ ఆహారాలు అరిగేందుకు ఎక్కువ ఎనర్జీ అవసరం. దాంతో.. శరీరం అలసినట్లు ఫీలై, రెస్ట్ కావాలంటుంది. అందుకే వీటితో జాగ్రత్తగా ఉండాలిఅన్నింటికంటే ముఖ్యమైనది తీపి పదార్థాలు. కొంతమందికి టీ తాగితే కూడా నిద్ర వస్తుంది. ఎందుకంటే అందులో షుగర్ ఉంటుంది కాబట్టి. బెల్లం, తేనె బెటర్. వాటి బదులు ఇప్పుడు మనం షుగర్ వాడుతున్నాం. ఇది షుగర్ లెవెల్స్ పెరిగేలా చేస్తుంది. దాంతో అలసట వచ్చి, నిద్రలోకి జారుకుంటాం. మీరు పనిలో యాక్టివ్‌గా ఉండాలంటే, తీపికి గుడ్‌బై చెప్పాల్సిందే..

# ఆధ్యాత్మిక చింతన అప్పుడు మొదలవుతుంది

ఆధ్యాత్మిక చింతన అనేది కొందరిలో ఎక్కువగాను మరి కొందరిలో తక్కువగాను కనిపిస్తూ వుంటుంది. ఇంకొందరిలో అసలు ఇది ఏ మాత్రం కనిపించదు. అందుకు ప్రధాన కారణం వాళ్లు పెరిగిన వాతావరణమేనని చెప్పుకోవాలి.సాధారణంగా ఆధ్యాత్మిక చింతనకు అహంకారం మమకారం అడ్డుపడుతూ వుంటాయి.

రాతి విగ్రహాలను దైవ స్వరూపంగా భావించి పూజించడం కొంతమందికి నచ్చదు. అలా ఆరాధించే వాళ్లందరినీ వీళ్లు చిత్రంగా చూస్తూ, తమ పని తాము చేసుకుంటూ పోతుంటారు. ప్రతి విజయానికి తాము మాత్రమే కారకులమని వీళ్లు వాదిస్తూ వుంటారు. ఇంకొందరు నాది ... నావాళ్లు అనే వ్యామోహంలో కొట్టుకుపోతుంటారు. ఈ విషయానికే వీళ్లు పూర్తి సమయాన్ని కేటాయించడం వలన ఆధ్యాత్మిక చింతన అనేది అసలు కనిపించదు.

ఈ రెండు రకాల మనస్తత్వం కలిగిన వారిని కొన్ని రకాల పరిస్థితులు చుట్టుముడతాయి. అహంకారంతో సర్వం తామే అనుకున్న వాళ్లు, తాము నిమిత్తమాత్రులమని తెలుసుకుంటారు. అలాగే నాది నావాళ్లు అనే వ్యామోహంలో చిక్కుకున్న వాళ్లు నిజానిజాలను గ్రహిస్తారు. ఎప్పుడైతే అహంకారం మమకారం వదిలివేయ బడతాయో, అప్పటి నుంచే ఆధ్యాత్మిక చింతన మొదలవుతుంది.

తన కండబలమే తన ఆకలి తీరుస్తుంది తప్ప అందులో దేవుడి ప్రమేయమే లేదని అహంకరించిన కన్నప్ప, తన భార్యాబిడ్డల కడుపు నింపడం కోసం పాపాలకి పాల్పడిన వాల్మీకి ఆ తరువాత నిజానిజాలను గ్రహించి ఆధ్యాత్మిక చింతనవైపు అడుగువేయడాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

# శ్రీవారి ఆభరణాలు

కలియుగ దైవమైన 'శ్రీ వేంకటేశ్వర స్వామి'ని ఏడాది పొడవున వివిధ రకాల ఆభరణాలతో అలంకరిస్తూ వుంటారు. స్వామివారు అలంకార ప్రియుడు కాబట్టి, ఆయన మనసు దోచుకోవడానికి పూల హారాలు ... బంగారు హారాలు ... రత్నాల హారాలు పోటీ పడుతుంటాయి. ఆయా కాలాల్లో ఎందరో సంస్థానాధీశులు ... రాజులు ... చక్రవర్తులు స్వామివారిని దర్శించి అమూల్యమైనటు వంటి ఆభరణాలను కానుకలుగా సమర్పించారు. ఆ ఆభరణాలు స్వామివారి వైభవానికి ప్రతీకలుగా దర్శనమిస్తుంటాయి.

గర్భాలయంలో 'బంగారు పద్మ పీఠం'పై బంగారు పాదాలతో కొలువుదీరిన మూలమూర్తి అలంకరణలో ... వజ్ర కిరీటం .. వజ్రపు శంఖు చక్రాలు .. రత్న కిరీటం .. రత్నాల శంఖు చక్రాలు .. ఆకాశ రాజు కిరీటం .. భుజకీర్తులు .. భుజదండ భూషణాలు .. కర్ణ పత్రాలు .. చిన్న కంఠాభరణం .. బంగారపు పులిగోరు హారం .. గోపుహారం .. సువర్ణ యజ్ఞోపవీతం .. తులసీ పత్ర హారం .. అష్టోత్తర శతనామ హారం .. సహస్రనామ హారం .. దశావతార హారం .. శ్రీ వత్సం .. కౌస్తుభం .. సాలగ్రామహారం .. వజ్రపు అశ్వత్థ పత్ర హారం ... చంద్రవంక కంటే .. అయిదు పేటల కంటే ...



ఉదర బంధం .. వడ్డాణాలు .. సూర్య కఠారి (ఖడ్గం) రత్నాల కరపత్రాలు .. రత్నాల వైకుంఠ హస్తం .. రత్నాల కటిహస్తం .. రత్నాల మకరకంఠి .. నాగాభరణాలు .. అంకెలు .. వంటి ఆభరణాలతో స్వామివారిని అలంకరిస్తారు. నిండుగా ... నిత్య సుందరంగా కనిపించే స్వామికి ఈ ఆభరణాలు మరింత శోభను తెచ్చిపెడతాయి ...

# మహాలయ పక్షం

భాద్రపద బహుళ పాడ్యమి నుండిఅమావాస్య వరకు మహాలయ పక్షము"అంటారు.ఈ సమయంలో ఎటువంటి శుభకార్యాలు చేయరాదు. ఈ 15 రోజులు ప్రతి రోజు పితృ దేవతలకు తర్పణం శ్రాద్ధ విధులను నిర్వహించాలి. అలా కుదరని పక్షమున పితృ దేవతలు ఏ తిథిలో మరణిస్తే ఆ రోజు నిర్వహించాలి.

పొందుట అని అర్థములు.

అమావాస్య అంతరార్థం ' 'అమా' అంటే "దానితో పాటు", 'వాస్య' అంటే వహించటం. చంద్రుడు సూర్యుడిలో చేరి సూర్యుడితోపాటు కలిసి ఉండే రోజు కాబట్టి 'అమావాస్య' అన్నారు.

సూర్యుడు స్వయం చైతన్యవంతుడు.చంద్రుడు జీవుడే.మనస్సుకు అధిపతి. అదే చంద్రుని



ఈ పక్షములో పితరులు అన్నాన్ని ప్రతి రోజూ జలమును కోరుతారు. తండ్రి చనిపోయిన రోజున మహాలయ పక్షములలో పితృ తర్పణములు యధావిధిగా శ్రాద్ధ విధులు నిర్వర్తిస్తే పితృ దేవతలంతా సంవత్సరమంతా తృప్తి చెందుతారు.తమ వంశాభివృద్ధిని గావిస్తారు.వారు ఉత్తమ గతిని పొందుతారు. ఈ విషయాలన్నీ నిర్ణయ సింధువు, ధర్మసింధూ,నిర్ణయ దీపికా గ్రంథములు పేర్కొన్నాయి.

భాద్రపద మాసంలో శుక్లపక్షం దేవ పదము, కృష్ణ పక్షం పితృ పదము, అదే మహాలయ పక్షము.

**మహాలయమంటే-**

మహాన్ అలయః, మహాన్‌లయః మహల్ అలం యాతీతివా అనగా పితృ దేవతలకిది గొప్ప ఆలయము, పితృ దేవతల యందు మనస్సు లీనమగుట, పుత్రులిచ్చు తర్పణాదులకు పితృ దేవతలు తృప్తిని

ఉపాధి. మనస్సు పరమ చైతన్యంలో లయమైతే, జీవుడికి జీవభావం పోయి దైవభావం సిద్ధిస్తుంది. అదే నిజమైన అమావాస్య. చంద్రమండలం ఉపరితలం మీద నివసించే పితృదేవతలకు, అమావాస్య తిథి మిట్టమధ్యాహ్నమవుతుంది. అందుకే భాద్రపద అమావాస్య రోజున, దీపావళి అమావాస్య రోజున పితృదేవతలు పుత్రులిచ్చే తర్పణములకు ఎదురు చూస్తూ ఉంటారని ధర్మగ్రంథాలు తెలుపుతున్నాయి.

**మత్స్యపురాణగాథ:-** పితృదేవతలు ఏడు గణములుగా ఉన్నారు.వారి మానవ పుత్రిక "అచ్ఛోద". పితృదేవతలు ఒక సరస్సును సృష్టించారు. ఆ సరస్సుకు పుత్రిక పేరు పెట్టారు. ఆ అచ్ఛోద, సరస్సు తీరంలో తపస్సు చేసింది. పితృ దేవతలు సంతుష్టులై ప్రత్యక్షమయ్యారు. వరము కోరుకోమన్నారు. ఆమె వారిలో "మావసు" డను పితరుని కామ పరవశంతో వరునిగా కోరింది.

యోగభ్రష్టురాలయింది. దేవత్వంపోయి భూమి మీద కొచ్చింది.మావసుడు అచ్ఛోదను కామించలేదు. కనుక అచ్ఛోద "మావస్య" అనగా ప్రియురాలు అధీనురాలు కాలేక పోయింది. కనుక "మావస్య" కాని ఆమె "అమావస్య" లేక "అమావాస్య" అయింది.

తన తపస్సుచే పితరులను తృప్తినొందించిన అమావాస్య అనగా అచ్ఛోద పితరులకు ప్రీతిపాత్రమయింది. అందువలన పితృ దేవతలకు అమావాస్య (అచ్ఛోద) తిథి యందు పితులకు అర్పించిన తర్పణాది క్రియలు అనంత ఫలప్రదము, ముఖ్యంగా సంతానమునకు క్షేమము అభివృద్ధికరము. తప్పును తెలిసికొన్న అచ్ఛోది మరల తపోదీక్ష వహించింది. జననీ జనకులను ప్రేమానురాగాలను అందించి మరణానంతరం కూడా వారికోసం యథావిధిగా నైమిత్తిక కర్మల నాచరించి పితృ తర్పణాదులనిస్తే వారి ఋణం తీర్చుకున్న వాళ్లవుతారని పితరుల ఆశిస్సులతో వంశాభివృద్ధి జరుగుతుందని చెప్తోంది మహాలయ అమావాస్య.

తండ్రి జీవించి,తల్లిని కోల్పోయినవారైతే ఈ పక్షంలో వచ్చే నవమినాడు తర్పణ, శ్రాద్ధ విధులను ఆచరించాలి. తల్లీ,తండ్రీ ఇద్దరూ లేనివారు ఈ పక్షాన తప్పక పితృకర్మలు చేయాలి. ఈ పక్షమంతా చేయలేనివారు ఒక్క మహాలయ అమావాస్య రోజునాడైన చేయాలి.

దానశీలిగా పేరుపొందిన కర్ణుడికి మరణానంతరం స్వర్గం ప్రాప్తించింది. ఆయన స్వర్గలోకానికి వెళుతుండగా మార్గ మధ్యంలో ఆకలి, దప్పిక కలిగాయి. ఇంతలో ఒక ఫలవృక్షం కనిపించింది. పండు కోసుకుని తిందామని నోటి ముందుంచుకున్నాడు ఆశ్చర్యం ! ఆ పండు కాస్తా బంగారపు ముద్దగా మారిపోయింది.

ఆ చెట్టుకున్న పండ్లే కాదు మిగతా ఏ చెట్టు పండ్లు కోయబోయినా అదే అనుభవం ఎదురైంది. ఇలా లాభం లేదనుకుని కనీసం దప్పిక యినా తీర్చుకుందామనుకుని సెలయేటిని సమీపించి దోసిట్లోకి నీటిని తీసుకుని నోటి ముందుంచుకున్నాడు. ఆ నీరు కాస్తా బంగారపు నీరుగా మారి పోయింది.

స్వర్గలోకానికెళ్లాక అక్కడ కూడా అదే పరిస్థితి ఎదురైంది. దాంతో కర్ణుడు తాను చేసిన తప్పిదమేమిటి తనకిలా ఎందుకు జరుగుతున్నదని వాపోతుండగా "కర్ణా! నీవు దానశీలిగా పేరు పొందావు. చేతికి ఎముక లేకుండా దానాలు చేశావు అయితే ఆ దానాలన్నీ బంగారం, వెండి, డబ్బు రూపేణా చేశావు గానీ కనీసం ఒక్కరికి కూడా అన్నం పెట్టి ఆకలి తీర్చలేదు. అందుకే నీకీ దుస్థితి ప్రాప్తించింది"అని అశరీరవాణి పలుకులు వినిపించాయి. కర్ణుడు తన తండ్రి అయిన సూర్యదేవుని వద్దకెళ్లి పరిపరివిధాల ప్రాధేయపడగా ఆయన కోరిక మేరకు ఇంద్రుడు కర్ణునికి ఒక అపురూపమైన అవకాశమిచ్చాడు. నీవు వెంటనే భూలోకానికెళ్లి అక్కడ అన్నార్తులందరికీ అన్నం పెట్టి మాతా పితరులకు తర్పణలు వదిలి తిరిగి రమ్మన్నాడు.

ఆ సూచన మేరకు కర్ణుడు భాద్రపద బహుళ పాడ్యమినాడు భూలోకానికి చేరాడు. అక్కడ పేదలు, బంధుమిత్రులు అందరికీ అన్నసంతర్పణ చేశాడు. పితరులకు తర్పణలు వదిలాడు. తిరిగి అమావాస్య నాడు స్వర్గానికెళ్లాడు. ఎప్పుడైతే కర్ణుడు అన్న సంతర్పణలు, పితృతర్పణలు చేశాడో అప్పుడే ఆయనకు కడుపు నిండి పోయింది, ఆకలి తీరింది. కర్ణుడు భూలోకంలో గడిపి తిరిగి స్వర్గానికెళ్లిన ఈ పక్షం రోజులకే మహాలయపక్షమని పేరు.ఈ మహాలయ పక్షములో చివరి రోజే మహాలయ అమావాస్యగా పిలుస్తారు.

# నొప్పుల మాత్రలు వేసుకునే వారికి హెచ్చరిక

వైరల్ ఫీవర్స్ రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఫీవర్ తరువాత బాడీ పెయిన్స్ తో తీవ్ర ఇబ్బందులు పెరుగుతున్నాయి. ఈ నొప్పుల నుంచి ఉపశమనం పొందాలంటే ఎలాంటి ట్రీట్మెంట్ తీసుకోవాలో వైద్య ఫిజిషియన్ మనోజ్ సాయి తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో సీజనల్ వ్యాధులతో పాటు వైరల్ ఫీవర్స్ రోజు రోజుకు పెరుగుతున్నాయి. వైరల్ ఫీవర్స్ తగ్గిన తరువాత కూడా బాడీ పెయిన్స్ మాత్రం తగ్గడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరి కొందరు పెయిన్ కిల్లర్స్ టాబ్లెట్స్ వాడుతున్నారు.

వైరల్ ఫీవర్ వచ్చి తగ్గిపోయిన తర్వాత బాడీ పెయిన్స్ కు ఎలాంటి ట్రీట్మెంట్ తీసుకోవాలంటే.. ఫీవర్ వచ్చినప్పుడు మన బాడీలో యాంటిజెన్, యాంటిబాడీ రియాక్షన్ కావడం వల్ల బాడీలోని బోన్స్ లో ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. పోస్ట్ వైరల్ ఆర్థరైటిస్, అర్థాల్జియా అంటారు. జాయింట్ పెయిన్స్, జాయింట్ టెండర్నెస్, ఇలాంటి




లక్షణాలు ఉంటాయి. వీటికి మనం పెయిన్ కిల్లర్స్ తక్కువగా వాడడం మంచిది.

పారాసెటమాల్ వేసుకోవడమే అన్నిటికంటే ఉత్తమం. కీళ్ల నొప్పులు అనేవి పేషెంట్ మీద ఆధారపడి ఉంటాయి. కొందరికి వారం రోజుల్లో తగ్గిపోతాయి, మరికొందరికి రెండు వారాలు పట్టొచ్చు. కొందరికి నాలుగు వారాలు పట్టొచ్చు. మరికొందరిలో అయితే 6 నెలలు కూడా పట్టే అవకాశం ఉంది. కానీ నొప్పులు ఉన్నాయని నొప్పుల టాబ్లెట్స్ వాడితే ప్లేట్‌లెట్స్ కూడా తగ్గే అవకాశం ఉంది. ఈ విషయాలను పాటిస్తే బాగుంటుందని వైద్యులు మనోజ్ సాయి తెలిపారు.

# నెయ్యి కల్తీదా? మంచిదా?

నెయ్యి మన శారీరక ఆరోగ్యానికే కాదు చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. నెయ్యిలోని విటమిన్-%ూ% మన కంటి,చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నెయ్యి రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడుతుంది.

నెయ్యిలో ఉండే ఒమేగా 3 యాసిడ్స్ గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి.



ప్రస్తుతం మనలో చాలా మంది దుకాణాల్లో లభించే నెయ్యిని కొనుగోలు చేసి వాడుతున్నారు. ఈ నెయ్యి స్వచ్ఛమైనదా లేదా కల్తీనా? అనే సందేహాలు మనందరికీ ఉన్నాయి. దీన్ని తెలుసుకోవాలంటే సాధారణ పరీక్షలు చాలు

**ఉప్పు పరీక్ష:** మనందరికీ మన వంటగదిలో ఉప్పు ఉంటుంది. మీ చేతిలో చెంచా ఉప్పు సరిపోతుంది.. మీరు వాడుతున్న నెయ్యి లేదా కొనుక్కోవాలనుకునే నెయ్యి కల్తీగా లేక మంచిదా అనే విషయాన్ని నిరూపిస్తుంది.

ఈ టెస్ట్ చేయాలనుకున్న నెయ్యి గిన్నె తీసుకోండి. ఒక చిటికెడు హైడ్రోక్లోరిక్ యాసిడ్, ఒక చెంచా ఉప్పు తీసుకుని కలపాలి. ఈ మిశ్రమాన్ని సుమారు 20 నిమిషాల పాటు అలాగే ఉంచండి. అప్పుడు అది ఎర్రగా మారితే మీ నెయ్యి కల్తీ అని, కాకపోతే కల్తీ లేనిదని తెలుసుకోవచ్చు.

**నీటి పరీక్ష:** ఒక గ్లాసు నీటిని తీసుకోండి. అందులో మీ దగ్గర ఉన్న నెయ్యిలోంచి ఒక చుక్క తీసి లోపల వేయండి. నెయ్యి నీటిలో తేలితే అది కల్తీ లేనిది. దీనికి విరుద్ధంగా నీటిలో కలిపితే, అది కల్తీ అని తెలుసుకోండి.

అదేవిధంగా ఒక పాత్రలో నీటిని తీసుకుని బాగా మరిగించాలి. ఈ నీటిలో కాస్త నెయ్యి వేసి పక్కన పెట్టుకోవాలి. కొంత సమయం తరువాత, నీటిపై పొరను విస్తరించినట్లయితే, దానిని కల్తీ అంటారు.

**అరచేతి పరీక్ష:** ఒక చెంచా నెయ్యి తీసుకొని మీ అరచేతిపై పోయాలి. తర్వాత రెండు చేతులతో బాగా రుద్ది వాసన చూసుకోవాలి. స్వచ్ఛమైన నెయ్యి దాని వాసన ద్వారా తెలుస్తుంది. అదేవిధంగా బాగా రుద్దిన తర్వాత రంగు లేకుండా ఉంటే కల్తీ అంటారు.

నెయ్యి మన శారీరక ఆరోగ్యానికే కాదు చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. నెయ్యిలోని విటమిన్-A మన కంటి,చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నెయ్యి రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడుతుంది.

## జిప్సం ఉత్పత్తిని ప్రారంభించిన ఎన్టిపిసి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఎన్టిపిసి సింహాద్రి లో విద్యుత్ ఉత్పత్తి తో పాటు పర్యావరణ పరిరక్షణకై మరొక ఉత్పత్తి కూడా ప్రారంభమైంది. ఈ మేరకు ఎన్టిపిసి సింహాద్రిలో మొదటసారి తయారుచేసిన జిప్సంను బయట పరిశ్రమల కొరకు పంపుతున్న వాహనాన్ని సంస్థ జిజిఎం సంజయ్ కుమార్ సిన్హా జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్.కె డేవిడ్, పద్మప్రియ, ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగుల పాఠశాలను సందర్శించిన కేంద్ర మంత్రి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లేబెన్స్ హిల్ఫే మానసిక దివ్యాంగుల పాఠశాలను కేంద్ర సామజిక న్యాయము మరియు సాధికారిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయ డాక్టర్ వీరేంద్రకుమార్ తమ సిబ్బందితో కలిసి పాఠశాలను సందర్శించారు. గౌరవనీయ మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ మరియు జె.మాధవి, అసిస్టెంట్ డైరెక్టర్, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు పోలీసు సిబ్బంది కూడా వారిని అనుసరించారు.

పాఠశాల యందు జరుగు కార్యకలాపాలను పాఠశాల డైరెక్టర్ శ్రీమతి జి.లక్ష్మిసూర్యశ్రీ వివరించారు. పాఠశాల సిబ్బందితో కలసి మంత్రివర్యులు కొన్ని తరగతులను పర్యవేక్షించారు. మంత్రివర్యులు పాఠశాల చేసిన కృషిని అభినందించారు.

పాఠశాల యాజమాన్యం ఉచిత రీతిని అతిథులను సత్కరించారు.

## ఆర్థిక సాయం అందించేందుకు కృషి: ఎమ్మెల్యే



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఇటీవల దేవరాపల్లి మండలం ములకలాపల్లి గ్రామానికి చెందిన వడగల్ల యశ్వంత్ (12 సంవత్సరాలు) విద్యుత్ షాక్ గురై మృతి చెందిన విషయం తెలిసిందే. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ గురువారం యశ్వంత్ కుటుంబాన్ని పరామర్శించారు. స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ములకలాపల్లి గ్రామానికి చేరుకొని యశ్వంత్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని భరోసా కల్పించారు.

## పద్మనాభం మండలం తాసిల్దార్ కార్యాలయానికి ప్రధానీమోడీ చిత్రపటం బహుకరణ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించు సేవ పక్షోత్సవములలో భాగంగా ప్రతి తాసిల్దార్ కార్యాలయంలో ప్రధానీ మోడీ చిత్రపటాలను అందిస్తామని, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగ కన్వీనర్, రుపాకుల రవికుమార్ తెలియజేశారు. సేవా కార్యక్రమాలలో భాగంగా పేద ప్రజలకు సేవలు అందిస్తున్న పద్మనాభం తాసిల్దార్ ఎం.ఆనంద్ కుమార్‌ని పుష్పగుచ్చం ఇచ్చి శాలువ కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పద్మనాభం మండలం అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి. పాలురి కృష్ణారావు, ట్రేడర్స్ సెల్ కో కన్వీనర్ గోవింద్, బిజెపి నేతలు, నారాయణరాజు పేట సర్పంచి సూర్యనారాయణ, మజ్జి పేట ఎంపిటిసి శ్రీనివాసరావు, సన్యాసిరావు, హంస మహేష్, మాజీ జడ్పిటిసి దామోదర్, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే నష్టాలు వస్తున్నాయి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** "ప్రైవేటు ఉక్కు ఫ్యాక్టరీల మాదిరిగా విశాఖ స్టీల్‌కు లాభాలు ఎందుకు రావడంలేదు" అని "ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సెప్టెంబ్ 17న ప్రెస్‌మీట్‌లో ప్రశ్నించారు. "ఆడలేక మద్దెల ఓడు" అన్నట్లు కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించలేక విశాఖస్టీలు పై అభాండాలు వేయడం ఆపాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ 120 % ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించిన చరిత్ర ఉంది. కేంద్ర ప్రభుత్వం గత 30 ఏళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోయినా సొంత లాభాలతో సాలీన 32 లక్షల టన్నుల సామర్థ్యం నుంచి 73 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి పెంచింది. హుద్‌హుద్ నష్టాలు వెయ్యి కోట్లను కేంద్రం ఒక్క రూపాయి కూడా భరించలేదు. కోవిడ్ కాలంలో కూడా విశాఖ స్టీల్ లాభాల్లోనే ఉంది. రాజకీయ కారణాలతో రాయబెరిల్లీ లో రైల్‌వీల్ ప్లాంట్ కోసం 2 వేల కోట్లు అనవసరంగా ఖర్చుపెట్టించారు. ఒడిస్సా మైనింగ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి ఇనుపగనుల కొనుగోలు కోసం ఒక్క టన్ను కూడా రాకపోయినా వెయ్యికోట్లు వృధాగా ఖర్చు పెట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పన్నులు, డివిడెండ్ల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ. 58 వేల కోట్లు చెల్లించారు. ఏ ప్రైవేటు కంపెనీ అయినా ఇంత పన్నులు చెల్లించిందా? కేంద్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడులు రూ.4890 కోట్లు మాత్రమే. ప్రభుత్వ రంగం అయినందువల్ల విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సుమారు 5 వేల మంది ఎస్.సి, ఎస్.టి అధికారులు, కార్మికులు ఉద్యోగాల్లో చేరారు. ఏ ప్రైవేటు స్టీల్ ప్లాంట్‌లోనైనా ఇంత మంది ఎస్.సి, ఎస్.టి లకు ఉద్యోగాలు ఇచ్చారా? విశాఖ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖ స్టీల్ ప్లాంట్ కారణం కాదా? కాని గత మూడున్నర సం?ల నుంచి 3 లక్షల కోట్లు విలువైన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను దక్షిణ కొరియా "పోస్కో"కు కట్టబెట్టాలనే దృఢమైన నిర్ణయంతో బిజేపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. కేంద్ర బిజేపి ప్రభుత్వం పైసా ఖర్చు లేకుండా సెయిల్‌లో విలీనం చెయ్యవచ్చు. కాని కేంద్ర ప్రభుత్వం ఎందుకు విశాఖ స్టీల్‌ను సెయిల్ తో విలీనం చెయ్యడంలేదు. విశాఖ స్టీల్‌ను సెయిల్‌తో విలీనం చేస్తే ప్రైవేటు చెయ్యడం సాధ్యంకాదు. రాష్ట్ర ప్రభుత్వం బిజేపికి వంతపాడే ప్రైవేటీకరణ వాదనలు చేయడం సరికాదు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకుండా సాలీన విశాఖ స్టీల్ ప్లాంట్ రూ.3 వేల కోట్లకు పైగా అదనంగా ఖర్చు పెట్టవల్సి వస్తున్నది. అందుకే సొంత గనులు ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ స్టీల్ అధారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) లో విలీనం చేయాలని పోరాట కమిటీ ఎంత మొరపెట్టుకున్నా కేంద్ర ప్రభుత్వం ఎందుకు మొండిగా నిరాకరిస్తున్నది?సెయిల్ అదనంగా 20 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యం పెట్టుకుంది. దీనికి లక్షకోట్లు అదనంగా పెట్టుబడులు కావాలి. కాని విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్ లో విలీనం చేస్తే 20 మిలియన్ టన్నుల ఉత్పత్తి సులభంగా పెంచవచ్చు.దీని వల్ల ఉభయ ప్రభుత్వ రంగ పరిశ్రమలకు లాభకరంగా ఉంటుంది. అయినా కేంద్రం ఎందుకు పెడచెవిన పెడుతుందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఎందుకు నిలవెయ్యడం లేదు? ప్రముఖ ప్రైవేటు స్టీల్ ప్లాంట్లు అయిన "ఎస్సార్ స్టీల్" కంపెనీ రూ.55 వేల కోట్లకు పైగా అప్పులుచేసి దివాళా తీసింది. కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల అప్పులను మాఫీ చేసి ఆర్సెల్ మిట్టల్ కంపెనీకి ట్రిబ్యునల్ ద్వారా అప్పగించింది. ఇటువంటి ఘనకార్యాలు చేసిన ప్రైవేటు స్టీలు కంపెనీలను ముఖ్యమంత్రి పొగడటం సరైందికాదు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నూరు శాతం ప్రైవేటుకు అమ్మాలని కేంద్ర బిజేపి ప్రభుత్వం గత మూడున్నర సం?లకు పైగా తమ విధానాన్ని ప్రకటించింది. ప్రతి రోజు 15 కోట్లు నష్టాలు రప్పిస్తున్నది. అప్పటి నుంచి అడుగడుగున నష్టాలు రప్పించే పద్ధతులు అనుసరిస్తున్నది. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి తగ్గించి, కార్మికులు, అధికారులు 5 వేల మంది రిట్కైర్ అయినా ఒక్కరిని కూడా రిక్రూట్ చేయలేదు. నేడు 3 వేల మందిని విఆర్ఎస్ పేరుతో భయటకు గెంటి వేయాలని రూ.1260 కోట్లు కేంద్రం కేటాయించింది. ఇదే డబ్బులు ప్లాంట్‌లో ఉత్పత్తి పెంచాటానికి ఎందుకు కేటాయించరు? 5 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చింది.కార్మికులకు వేతన ఒప్పందం చేయలేదు. కార్మికుల సౌకర్యాలన్నీ తీసివేశారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు మా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పోరాట కమిటీ నిర్ణయించింది.

స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం అక్టోబరు మొదటి వారంలో కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా, రైతు తదితర ప్రజా సంఘాలతో కలిపి 3 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్షలు జరుపుతామన్నారు. ఈ దీక్షల్లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ఎటువంటి త్యాగాలకైన పోరాటాలకైన ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు.

## బాబు కన్నా జగన్ 100 శాతం బెటర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు పాలన చూసిన ప్రజలు ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు కన్నా మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి పాలన చాలా బెటర్ అన్న అభిప్రాయానికి వచ్చేశారని విశాఖ దక్షిణ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తాడేపల్లి వద్ద గల జగన్ నివాసంలో మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరి నేటికి నాలుగేళ్లు పూర్తయిందని గుర్తు చేసుకున్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నవ రత్నాలు పథకాలు ద్వారా కోట్లాది మంది ప్రజలకు మేలు జరిగింది అని కొనియాడారు. కూటమి అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలు అంటూ ఊరించి వంద రోజుల్లో ప్రజలను ఉసూరు మనిపించారు అని విచారం వ్యక్తం చేశారు. మహిళలకు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అని ప్రకటనలో చేసినా ఆచరణలో తుస్సు మనిపించారని ఎద్దేవా చేశారు. అన్న క్యాంటీన్లు అదుగో ఇదిగో అంటూ కాలక్షేపం చేస్తున్నారని మండి పడ్డారు. . అలాగే, ఎన్నికల ముందు అమ్మఒడి పథకం అమలు అడ్డుకుని ఎన్నికల కోడ్ అని ప్రజలకు నిధులు అడ్డుకుని, తీరా ఈ ఏడాది తల్లికి వందనం ఇంకా అధ్యయనం చేయాలి అంటూ, విద్యా శాఖ మంత్రి లోకేష్ చేతులు ఎత్తేసి ప్రజాగ్రహం చవి చూస్తున్నారన్నారు. వందేళ్లలో కొత్త పెన్షన్, రైస్ కార్డు దరఖాస్తు నోటిఫికేషన్ ఇవ్వలేదు అని ఆయన మండి పడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గ్రాఫ్ వంద రోజులలో పూర్తిగా పడిపోయింది అన్నారు. కేంద్రం జమిలు ఎన్నికలు బిల్లు ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ప్రతి మహిళకు నెలకు 1500, రైతులకు 20 వేల ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉద్యోగం లేదా 3 వేల నిరుద్యోగ భృతి, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అన్నీ అమలు చేయలేదు అని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు అని అన్నారు. విశ్వసనీయత, నిబద్ధతకు జగన్ సర్కార్ నిలువెత్తు నిదర్శనం అన్నారు. జగన్ హయాంలో అమ్మ ఒడి, రైతు భరోసా, చేయూత, ఆసరా, తదితర సంక్షేమ పథకాలు ఇంకా ప్రజలు మరచి పోలేదు అన్నారు. లోక్ సత్తా పార్టీ అధినేత జయ ప్రకాశ్ నారాయణ చెప్పినట్టు జగన్ మళ్లీ గెలవకుంటే ఏ పి లో పథకాలు అమలు జరగవు అన్నది నిరూపణ అయింది అని ఆయన స్పష్టం చేశారు. కాగా, జగన్ ముందెన్నడూ లేని విధంగా రెట్టించిన హుషారు, ఉత్సా హంగా కనిపించారు అని వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు.

## దక్షిణ నియోజకవర్గం లో అన్న క్యాంటీన్ లు ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ నియోజకవర్గం లో కేజిహెచ్, టర్నల్ చౌట్రి, ఫ్రూట్ మార్కెట్ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్ లను విశాఖ ఎంపీ శ్రీ భరత్ గారు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ సౌత్ ఇన్చార్జి సుధాకర్ గారు అన్న క్యాంటీన్ లను ప్రారంభించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు కూటమి నేతలతో కలసి పలువురికి స్వయంగా వడ్డించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు రుచికరమైన, నాణ్యమైన ఆహారం 5 రూపాయలకు అందించిన గొప్ప విషయం అని అన్నారు. పేదలకు అవసరమైన ప్రదేశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి హామీ నెరవేర్చడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధికి రూ.50వేల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేసిన ఐలా సంస్థ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి సహాయ నిధికి కంచరపాలెంలోని ఐలా సంస్థ చైర్మన్ జగపతి రాజు రూ.50వేల చెక్కును జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్‌కు శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అందజేశారు. రాష్ట్రంలో ఇటీవల వచ్చిన వరదల నేపథ్యంలో బాధితుల సహాయర్థం రూ.25 వేల చెక్కును, మరో రూ.25 వేల విలువ గల రొట్టెలు, బిస్కెట్లని జిల్లా యంత్రాంగానికి ఇదివరకు అందజేశామన్నారు. దీంతో ఒక లక్ష రూపాయలు తమ సంస్థ నుంచి అందించామని ఐలా చైర్మన్ కలెక్టర్‌కు వెల్లడించారు. వరదల సమయంలో వాసివ ఇండస్ట్రీయల్ అసోసియేషన్, పివా, ఐలా సంస్థల తరపున రూ.15.50 లక్షల విలువ గల ఆహారాన్ని బాధితులకు అందజేసినట్లు కలెక్టరుకు చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ఐలా, పివా, వాసివ సంస్థలను జిల్లా కలెక్టర్ అభినందించారు.

## ప్రసాదరావును విధుల నుండి తొలగించండి : ఎస్ఎఫ్ఐ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వార్డెన్ తప్పులు ఎత్తి చూపిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వార్డెన్ ఆర్.ప్రసాద్ రావుని సస్పెండ్ కాకుండా పూర్తిగా విధుల నుండి తొలగించాలి.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయం అల్లిపురం వద్ద పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు: ఎన్. శ్రీను, యు నాగరాజు మాట్లాడుతూ ఈనాడు నంబర్ 2 చిన్నపిల్లల ఎస్సీ హాస్టల్లో ఈనెల తొమ్మిదవ తారీఖున విద్యార్థులతో మరుగు దొడ్లు కడిగిస్తున్న కొన్ని ఫొటోస్ ఏఐఎస్ఎఫ్ దృష్టికి రావడంతో 10వ తారీఖున రాత్రి వార్డెన్ సమక్షంలో విద్యార్థులతో మాట్లాడే సందర్భంలో విద్యార్థులు ఒక్కొక్కరు పది రూపాయలు వేసుకొని ఫినాయిల్ కొని మరుగుదొడ్లు శుభ్రం చేస్తున్నామని విద్యార్థులు తెలియపరిచారు. విషయాన్ని వెంటనే ఏ.ఎస్.డబ్ల్యు.ఓ శ్యామలకి తెలియపరచడం జరిగిందని, అలాగే ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కే.రామారావుని 12వ తారీకు కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్‌కి తెలియపరచడంతో హాస్టల్ వార్డెన్ ఆర్ ప్రసాద్ రావుని సస్పెండ్ చేసి, వర్కర్ అప్పారావుని విధుల నుంచి తొలగించడం జరిగింది. తప్పుని ఒప్పుకోకుండా ఆర్ ప్రసాద్ రావు ప్రెస్ మీట్ పెట్టి ఏఐఎస్ఎఫ్ నాయకులు నన్ను డబ్బులు అడిగారు. నేను ఇవ్వలేదు. అందువల్ల కుట్ర పూర్వకంగా నన్ను సస్పెండ్ చేయించారు. అనే అంశాన్ని ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. విద్యార్థుల పక్షాన ఉన్నటువంటి విద్యార్థి సంఘం నాయకులపై ఆరోపణ చేస్తున్న వార్డెన్ ఆర్ ప్రసాద్ రావుని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆర్ ప్రసాద్ రావు వద్ద ఎటువంటి ఆధారాలున్నా బయట పెట్టాలని, బహిరంగ చర్చకు ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇటువంటి లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. విజయవాడ వరద బాధితులకు సహాయం నిమిత్తం విరాళాలు సేకరించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ విశాఖ జిల్లా సెక్రెటరీ మంగమ్మగారికి విరాళాలు అడిగామని ఆ వంకతో ఏఐఎస్ఎఫ్ నాయకులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వార్డెన్ ప్రసాద్ చేస్తున్న ఆరోపణలు అవాస్తం అని తెలిపారు. ఆర్. ప్రసాద్ రావు స్వయంగా వాట్సాప్ లో మెసేజ్ ద్వారా క్షమాపణలు చెప్పిన విషయాన్ని మీడియా వారికి చూపించడం జరిగిందని అన్నారు. ఏఐఎస్ఎఫ్ గురించి తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సభ్యులు కిరణ్, ప్రవీణ్ కుమార్, గ్రేస్ ప్రకాష్ పాల్గొన్నారు.

## ఘనంగా సింహాచలేశుని కళ్యాణం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్ర నామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమ శాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# అన్నార్తుల ఆకలి తీర్చడమే చంద్రన్న ధ్యేయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అన్నార్తుల ఆకలి తీర్చడమే ముఖ్యమంత్రి చంద్రన్న ధ్యేయంగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసారని, కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ జోన్-2 పరిధి 5వ వార్డులో మారికవలస కూడలిలో అన్నా క్యాంటీన్‌ను స్థానిక కార్పొరేటర్ మొల్లి హేమలతతో సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు కడుపునిండా భోజనం పెట్టే ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మానసపుత్రిక అన్నా క్యాంటిన్ కార్యక్రమం అని, ప్రజలు కూడా ఈకార్యక్రమానికి సహకరించాలని కోరారు. సేవాభావంతో ముందుకు వచ్చి అన్న క్యాంటీన్లకు విరాళాలు ఇచ్చి పేదల కడుపు నింపడంలో మీ వంతు పాత్ర పోషించాలని గంటా పిలుపునిచ్చారు. నాడు స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో డొక్కా సీతమ్మ గోదావరి దాటి వచ్చిన ప్రతీ ఒక్కరికీ కడుపునండా అన్నం పెట్టేవారని ఏ సౌకర్యాలు లేని సమయంలోనే పేదల కడుపు నింపిన గొప్ప మహోన్నత వ్యక్తిత్వం కలిగిన గొప్ప మానవతా వాది డొక్కా సీతమ్మ అని కొనియాడారు. అటు తరువాత 1983లో అధికారంలోకి వచ్చిన తరువాత దివంగత మహానేత ఎన్టీఆర్ తిరుపతిలో అన్నదాన ట్రస్టు ప్రారంభించారని చెప్పారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు వచ్చి తన ఆకలి తీర్చుకునే వారని చెప్పారు. ఈ ట్రస్టుకు దాతల నుంచి రూ.1000 కోట్లు ఆదాయం వచ్చిందని దానిని బ్యాంకుల్లో వడ్డీతోనే నిత్యాన్నదాన కార్యక్రమాలు కొనసాగించారన్నారు. వారి స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు 2014 నుంచి 2019 మధ్య రాష్ట్ర వ్యాప్తంగా 200కు పైగా అన్న క్యాంటీన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. పేదవాడి కడుపునింపేందుకు భవనాలు నిర్మించి పరిశుభ్రమైన వాతావరణంలో, నాణ్యమైన భోజనాన్ని రూ.5కే అందించామని చెప్పారు. కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ జనసేన టిడిపి ఇన్చార్జిలు కోరాడ రాజబాబు, సందీప్ పంచకర్ల, స్థానిక టిడిపి నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాండ్రాశి అప్పలరాజు,బోయ శ్రీను, రమాదేవి,నాగోతి వెంకట సత్యనారాయణ (జపాన్), జనసేన అధ్యక్షులు దేవర శివ, పొట్టి ప్రసాద్, గల రవి, కొండపు రాజు, ఇయ్యపు నాయుడు, ఈగల అప్పలనాయుడు, ఆనందరావు, కామరాజు, ముచి రామనాయుడు, బొడ్డేపల్లి రంగా, చక్రి, ఎం. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

## అనకాపల్లి ఎం.పీ. సీఎం రమేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రపంచవ్యాప్తంగా హిందువులందరు ఎంతో పవిత్రంగా భావించే కలియుగ దైవం తిరుమల శ్రీవారి ఆలయం పవిత్రతను దెబ్బతీసేలా గత వైస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వు వాడారని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న వెల్లడించిన విషయం మీద అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం రమేష్ స్పందించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వుతో తయారైన నెయ్యి వాడిన విషయం పై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ అంశం ప్రపంచ నలుమూలల ఉన్న కోట్లాది హిందువులను ఎంతో క్షోభకు గురి చేసింది అన్నారు. 2019 నుండి 2024 మధ్య వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అంతర్వేదిలో రథదగ్ధం, రామతీర్థంలో శ్రీ రాముని విగ్రహ శిరచ్ఛేదం, హిందూ దేవాలయాల పై దాడులు, విగ్రహాల ధ్వంసం, బలవంత మత మార్పిడులు, ఎటువంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ప్రార్థన మందిరాలు నిర్మాణం, దేవాలయాల ఆస్తుల ఆక్రమణ, హిందువుల పండగల పై ఆంక్షలు, తిరుమల, శ్రీశైలం వంటి ప్రముఖ హిందు పుణ్య క్షేత్రాల్లో అన్యమతస్తుల నియామకం, ధార్మికతను దెబ్బతీస్తూ వ్యాపార కార్యకలాపాలు ప్రోత్సహించడం వంటి అనేక హిందూ వ్యతిరేక కార్యకలాపాలు జరిగాయి అని ఆరోపించారు. తిరుమలలో నిత్యం జరిగే అన్నదానంలో నాణ్యతా లోపాలు, దర్శనాల టిక్కెట్లు అమ్మకాలు, సౌకర్యాల కల్పన, అభివృద్ధి పేరిటి చేపట్టిన పనుల్లో నిధుల దుర్వినియోగం, టీటీడీ నిధులు మళ్లింపు వంటి అనేక వార్తలు మీడియా కథనలులో వచ్చాయి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఇటువంటి అసంఖ్యాక సంఘటనలు జరిగిన క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అన్ని అంశాలపై దర్యాప్తు చేసి, నిందితులను చట్టం ముందుకు తీసుకు వచ్చేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఈ అంశం కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళాం అని కేంద్ర ఆహారశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి సైతం లడ్డూ అంశంపై దర్యాప్తు జరగాలి అని ఈ యొక్క ఆరోపణల గురించి పూర్తి స్థాయిలో విచారణ జరగాలని వ్యాఖ్యనించారు అని తెలియజేసారు.

# ఘనంగా శ్రీ కనక దుర్గమ్మ ఆలయ ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవర పాలెంలో సతకం పట్టులో కొలువైన శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం దుర్గాదేవి శరన్నవరాత్రి సందర్భంగా ఆలయం వద్ద పందిరాట మహోత్సవం అతి వైభవంగా జరిగింది. ఈ రాట పూజలో పాల్గొన్న దంపతులు పి వెంకట అప్పారావు, పొలిమేర శ్రీను, బుద్ధ సంతోష దంపతులు పాల్గొన్నారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలకు నూతన ఉత్సవ కమిటీని నియమించడం జరిగిందని, ఈ కమిటీ రెండు సంవత్సరాలు పాటు ఉంటుందని ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు తెలిపారు. బీశెట్టి అప్పారావు కళ్యాణ మండపంలో ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం ఘనంగా జరిగింది. నూతన ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ప్రముఖ వ్యాపారవేత్త భీమరశెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ ధర్మకర్తలుగా 9 మందిని నియమించారు. విల్లూరి మాధవ, పిళ్లా తారకేష్, పాలమరశెట్టి యుగంధర్, కర్రి కళ్యాణ్, కాండ్రేగుల వెంకట సాంబశివ, దాడి త్రినాథ్, బీశెట్టి ప్రసన్న, మళ్ళ రాజు, దాడి కిరణ్ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. దేవి శరన్నవరాత్రుల కరపత్రాన్ని, నాటికలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా దాడి జయవీర్, కొణతాల మురళీకృష్ణ, కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కర్రి సన్యాసినాయుడు, కే యం నాయుడు, మల్ల జగప్పారావు, శ్రీ గౌరీ పరమేశ్వరి కమిటీ శ్రీ గౌరీ పరమేశ్వరి ప్రజా టెంట్ హౌస్, శ్రీ మరిడిమాంబ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి ప్రసాదంలో జరిగిన అపచారం పై కఠిన చర్యలు తీసుకోవాలి



రావి మోహన్ చౌదరి

**బెంగళూరు, (ఆర్ఎన్ఐ):** శ్రీ తిరుమల బ్రహ్మాండ నాయకుడు కలి యుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి వారికి ప్రీతి పాత్రమైన, భక్తులు పవిత్రంగా స్వీకరించే మహాప్రసాదం లడ్డులో పంది, పశువుల కొవ్వు నూనె, చేప నూనెలతో గడచిన ఐదేళ్ళుగా చేయించి నట్లు పరిశోధనలో తేలటం పట్ల కర్ణాటక టీడీపీ కన్వీనర్ రావి మోహన్ చౌదరి తీవ్ర ఆందోళన చెందారు.

ఈ రోజు బెంగళూరులో విడుదల చేసిన ఒక ప్రకటనలో అయన ఇందుకు కారకులైన ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని అయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయం తెలిసి కర్ణాటక రాష్ట్రంలోని స్వామి వారి భక్తులు, హిందూ, సనాతన పరిరక్షణ సమితి సభ్యులకు తీవ్ర అసహనం వ్యక్త పరిచి తప్పకుండా చర్యలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ చూపాలని కోరారు.

వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమలను పవిత్రతను అన్ని అంశాల్లోను తీవ్రంగా దెబ్బతీశారని మోహన్ చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు.

హిందూ మత విశ్వాసాలు, సనాతన ధర్మం కాపాడాల్సిన మాతాధిపతులు, పీఠాధిపతులు తిరుమలలో స్థలాలు పొంది ఆశ్రమాల పేరుతో భవనాలు నిర్మించిన కళ్యాణ మండపాలు, కాటేజీలు నిర్మించి వ్యాపారం చేస్తున్నారని వీరికి గత ఐదు ఏళ్ళల్లో తిరుమలలో జరిగిన అక్రమాలపై పెదవి విప్పలేక హిందూ ధర్మాన్ని, సనాతన ధర్మాన్ని కాపాడలేని వారికి కేటాయించిన స్థలాలు, భవనాలు టీటీడీ వెంటనే స్వాధీనం చేసుకుని, వారికి ఇస్తున్న ఆలయ మర్యాదలు రద్దు చెయ్యాలని, అసలు అలాంటి వారిని అలిపిరి చెకపోస్ట్ దాటి కొండపైకి అనుమతించకుండా టీటీడీ, ప్రభుత్వం నిషేధించాలని మోహన చౌదరి కోరారు.

# రామకృష్ణాపురంలో శ్రీసత్యసాయి విద్యావిహార్ స్కూల్ మొదటి అంతస్తు ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం పుట్టపర్తిలో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె రత్నాకర్‌ని గౌరవంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.లక్ష్మణ రావు, ఉపాధ్యక్షులు సురేంద్ర, శ్రీ సత్య సాయి విద్యా విహార్, రామకృష్ణాపురం కరస్పాండెంట్ మల్లా రామేశ్వరరావు, శ్రీ సత్య సాయి ఎడ్యుకేషనల్ మరియు సర్వీస్ సొసైటీ, రామకృష్ణ పురం ఉపాధ్యక్షులు తాలాసు శ్రీను, కలిసి శ్రీకాకుళం జిల్లా పలాస మండలం రామకృష్ణా పురంలో స్వామివారి దివ్య ఆశీస్సులతో నడపబడుతున్న శ్రీ సత్య సాయి విద్యా విహార్ స్కూల్ నూతన భవన సముదాయ మొదటి అంతస్థు ప్రారంభించడానికి ఆహ్వానించడం జరిగింది. మా ఆహ్వానానికి గౌరవనీయులైన ఆర్.జె. రత్నాకర్ సానుకూలంగా స్పందించారని తెలియజేయుటకు మిక్కిలి సంతోషిస్తున్నాము అని స్కూలు ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఇది మంచి ప్రభుత్వం ఇంటింటి ప్రచారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నారా చంద్ర బాబు నాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 100 రోజుల పరిపాలన మీద ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని అనకాపల్లి నియోజకవర్గంలో కొణతాల రామకృష్ణ నాయకత్వంలో యువ నేత భీమరశెట్టి రాంకీ సూచన మేరకు అనకాపల్లి గవరపాలెం దిబ్బ వీధి ప్రాంతంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం సచివాలయం సిబ్బంది ఛాయా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జనసైనికులు పివి జగన్మోహన్ రావు, కొణతాల శ్రీనివాసరావు, మద్దాల జగదీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు శిలపరశెట్టి భాస్కరరావు, కొణతాల శ్రీనివాస రావు, ఆళ్ల మాధవ రావు, అప్పల రాజు, మద్దాల రాము నాయుడు తదితరులు పాల్గొని ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని వివరించి వారు ప్రేమని అభిమానాన్ని కోరారు.

# "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజాభీష్టం మేరకు, ప్రజా అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం కొనసాగుతుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు అన్నారు. ఈరోజు 27వ వార్డు నెహ్రూ బజార్ వద్ద జరిగిన "ఇది మంచి ప్రభుత్వం " కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు మాత్రమే అయినప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయే ముఖ్యమైన హామీలు నెరవేర్చామని తెలిపారు. ఉద్యోగులు బదిలీలు, పరిపాలన సౌలభ్యం మేరకు అనేక కార్యక్రమాల రూపకల్పన లో ప్రభుత్వ నిమగ్నమై ఉందని అన్నారు. మెగా డీఎస్సీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఒకటో తేదీ కి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, జాప్యం లేకుండా పెన్షన్ల పంపిణీ వంటి హామీలు నెరవేర్చామని స్పష్టం చేశారు. దక్షిణ నియోజకవర్గంలో ఓల్డ్ సిటీ ని, గోల్డ్ సిటీ గా మారుస్తామని, సీ. ఎస్ .ఆర్ నిధులతో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడతారని, నెహ్రూ బజార్ ఆధునీకరణ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజల వద్దకు వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టికర్ గోడకు అంటించి , కరపత్రం అందజేశారు. కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ హరేందీర ప్రసాద్, టీడీపీ సౌత్ ఇన్చార్జి శ్రీ సుధాకర్, వుడా సెక్రటరీ కీర్తి, జనసేన సౌత్ ఇన్చార్జి శివ ప్రసాద్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ వీరా రావు, మాజీ కార్పొరేటర్ రాజు, జనసేన 27 వార్డ్ అధ్యక్షులు చంటి, 27 వార్డ్ టీడీపీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం : టిడిపి నేతలు, మురళి, గణేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జీవీఎంసీ పరిధిలోని 80వ వార్డు పాత 23వ వార్డులో ఉన్న చినరామస్వామి కోవెల వీధి, దుడ్డువీధి, దేవుడు తోట ప్రాంతాలలో 100 రోజుల పాలనపై తిరిగిన సందర్భంగా ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి అన్నారు. వచ్చే మాసంలో అక్టోబర్ నెల నుండి వితంతు పెన్షన్స్ ఖాళీజాగా ఇళ్ల స్థలాల లోన్లు దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయడం జరుగుతుందని మురళి అన్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3000 రూపాయలు పెన్షన్ 4000 రూపాయలు చేసి వాళ్ళ కళ్ళల్లో ఆనందం నింపిందని దివ్యాంగుల 3000 రూపాయల పెన్షన్ ఒకే పర్యాయం 6000గా చేసి వారి కుటుంబాల్లో కూడా సంతోషాన్ని నింపిందని మురళి అన్నారు. అమ్మలాగా లక్షలాదిమందికి ఎన్టీఆర్ పేరుతో అన్నా క్యాంటీన్లో ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం పెట్టడం ద్వారా మధ్యతరగతి ప్రజల్లో ఆనందాన్ని నింపారనీ మురళి అన్నారు. గత ప్రభుత్వంలో కొనుగోలు చేసిన ధాన్యానికి 1674 కోట్ల రూపాయలు రైతాంగానికి కూటమి ప్రభుత్వం చెల్లించిందని మురళి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ధ ఈశ్వరరావు, కర్రి శివ, పెంటకోట చందర్రావు, జనసేన పార్టీ నాయకులు సూరిశెట్టి శివ, పెంటకోట గణేష్, పిళ్ళా ఉమా మహేశ్వర రావు, బిజెపి నాయకులు సంతోష్, కర్రీ పరదేశి నాయుడు పాల్గొన్నారు. 81 వ వార్డులో పార్టీ జిల్లా కార్యదర్శి మల్ల ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం. కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. నూరు రోజుల పాలనలో చంద్రబాబు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్ల రామకృష్ణ , మల్ల మోహన్, మల్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తియిన సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం అనకాపల్లి మండలంలో రేబాక గ్రామంలో గ్రామస్తులతో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మమేకమై, ప్రభుత్వ పాలన గురించి గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామస్తులకు అవగాహన కలిగించారు.ఇందులో భాగంగా ఒకటవ తేదీనే పింఛన్ల చెల్లింపు, అన్న క్యాంటీన్ ల ఏర్పాటు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, రైతుల ధాన్యం కొనుగోలు బకాయిల చెల్లింపు తదితర ప్రభుత్వ కార్యక్రమాలపై గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" స్టిక్కర్లను గ్రామస్తులకు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డి ఓ మంజులవాణి, గ్రామస్తుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు సంపూర్ణ సహకారం అందించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంపూర్ణ సహకారం అందించాలని, తాత్కాలికంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. డి.ఐ.ఈ.పి.సి. ( డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్స్ ప్రమోషన్ కమిటీ ) సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ విండో విధానంలో సులభతర రీతిలో అనుమతులు జారీచేయాలని, సమస్యలేమైనా ఉంటే అక్కడిక్కడే పరిష్కరించాలని పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన పలు వివిధ అంశాలపై స్పందిస్తూ కలెక్టర్ పలు మార్గదర్శకాలు జారీ చేశారు.ఆటో నగర్ పారిశ్రామిక వాడలో నీటి సరఫరాలో అంతరాయం లేకుండా పైప్ లైన్లకు మరామ్మతులు త్వరితగతిన చేపట్టాలని జీవీఎంసి అధికారులను ఆదేశించారు. ఆర్.వో.బి. నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పీఎం ఈజీపీలో భాగంగా ఎంఎస్ఎంఈ పథకం కింద దరఖాస్తులకు పరిశీలించి ఆమోదం తెలపాలని అన్నారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక వాడల్లో భద్రతాపరమైన ఏర్పాట్లపై ఎప్పటికపుడు ఆడిట్ చేయాలని, అలాగే మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు.

ముందుగా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి అజెండా అంశాలను కలెక్టర్ కు వివరించారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల గురించి తెలిపారు.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్. గణపతి, ఏడీ రమామణి, ఎల్డిఎం ఎం.శ్రీనివాస్, డిఆర్డిఎ పీడీ ఎం.ఎస్.శోభారాణి, ఆర్ అండ్ బి ఎస్ఈ కె.కాంతి మతి, ఇతర సంబంధిత అధికారులు, పలువురు ఔత్సాహికులు తదితరులు పాల్గొన్నారు.

## నిలువ చేసిన కలప పట్టివేత

### రెండు మిషన్లు సీజ్

**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** చింతపల్లి సెక్టర్ పరిధిలోని రెండు లక్షల వలువచేసే కలప స్వాధీన పరచుకోవడం జరిగిందని అటవీ శాఖ చింతపల్లి రేంజ్ అధికారి బి అప్పారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చింతపల్లి రేంజ్, సెక్టర్ పరిధిలోని గడపరాయి గ్రామంలో కార్పెంటర్ కేశవరావు నివాస గృహంలో నిలువ చేసిన కలపను అటవీ శాఖ ఉత్తరాంధ్ర స్క్వాడ్ సిబ్బందికి గుర్తుతెలియని వ్యక్తులు సమాచారం అందించడంతో అటవీశాఖ విశాఖపట్నం స్కాడ్ సిబ్బంది గడపరాయి గ్రామాన్ని సందర్శించి కార్పెంటర్ కేశవరావు ఇంట్లో నిలువ చేసిన కలపను స్వాధీనం చేసుకుని చింతపల్లి అటవీశాఖ డిఆర్ఓ వెంకటరాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జి భీమన్న పడాల్ సహకారంతో చింతపల్లి డివిజనల్ అటవీశాఖ కార్యాలయానికి తరలించడం జరిగిందన్నారు. వేగిస, గన్నర్ మద్ది, టేకు మొత్తం 178 కలప ముక్కలు విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందన్నారు. ఫారెస్ట్ చట్టం ప్రకారం ఇంట్లో నిల్వ చేసిన కేశవరావు పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి : బాగ్చీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుని లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు రచించుకొని ముందుకు సాగాలని గమ్యం చేరే సమయంలో, కాంపిటేటివ్ పరీక్షల్లో ఒడిదొడుకులు సహజమని ఒత్తిళ్లకు లోనవ్వకుండా ఒడిదుడుకులు తట్టుకొని ముందుకు సాగాలని విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంక బ్రతా బాగ్చి కోరారు. శుక్రవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శ్రీ నవోదయ జూనియర్ కాలేజీ అద్భుతః పేరిట నిర్వహించిన కాలేజీ ఫెస్ట్ కు అయన ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఒత్తిళ్లకు లోనవ్వకుండా ఒడిదుడుకులు తట్టుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. ఉద్యోగం రాలేదనే నిరాశానిస్పృహలకు లోనుకాకుండా పదిమందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి చేరుకోవాలని డాక్టర్ శంక బ్రతా బాగ్చి సూచించారు. విశిష్ట అతిధిగా హాజరైన అంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గౌరవించే విధంగా నడుచుకోవాలన్నారు. సెల్‌ఫోన్ వాడకం తగ్గించి సత్ప్రవర్తనతో కూడి ఉండాలని సూచించారు.సామజిక మాధ్యమాల్లో అప్రమత్తంగా ఉండాలని కోరారు. విద్యార్థులు చదువును బలవంతంగా భావించకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సీతారాం ఆకాంక్షించారు.మరో అతిధి ప్రముఖ మోటివేటర్ షేక్ అన్వర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ ప్రతిభ, సృజనాత్మకత లకు మెరుగు పెడుతూ, తల్లితండ్రుల అకాంక్షలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.శ్రీ నవోదయ జూనియర్ కాలేజ్ సెక్రటరీ,కరెస్పాండంట్ డాక్టర్ బీఆర్ఎస్ నారాయణ మాట్లాడుతూ తమ సంస్థలో ప్రతి విద్యార్థికి ఎటువంటి వత్తిడి లేకుండా నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విభిన్నమైన ఆకర్షణీయమైన కార్యక్రమాలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థినీ,విద్యార్థులు సందడిచేసారు. సోలో, యుగళగీతం, బృంద నృత్యాలతో విద్యార్థినీ, విద్యార్థులు అబ్బురపరిచారు. అత్యంత సందడిగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీ నవోదయ జూనియర్ కాలేజ్ డీన్ బీశెట్టి మురళి ప్రకాష్, డైరెక్టర్ విశ్వ కీర్తి. ప్రిన్సిపాల్ మైకేల్ జాన్ ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విజయ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉడుపు రాట మహోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జిల్లా, జీవీఎంసీ 7వ వార్డు, మధురవాడ శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గా దేవి ఆలయ శరన్నవరాత్రి ఉడుపు రాట మహోత్సవం శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ఆలయప్రధానార్చకులు శ్రీకాంత్ శర్మ శాస్త్రోక్తంగా ఆలయ ప్రాంగణంలో ధర్మకర్త మండలి సభ్యులు బంగారు అశోక్ కుమార్, ఝాన్సీ దంపతులచే పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మీ మాట్లాడుతూ మధురవాడ పరిసర ప్రాంతాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని గత 40 ఏళ్లగా అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. వచ్చే నెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రతీ రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, సహస్ర కుంకుమార్చన, పంచామృత అభిషేకాలు, హోమాలతో పాటుగా కలశ,పల్లకీ,సారే యాత్రలు, వసంతోత్సవం, అన్న సమారాధ, అఖండ దీపారాదన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కావున భక్తులు ఉత్సవాల్లో పాల్గొని విజయదుర్గా దేవి ఆశీస్సులు పొందాలని ఆమె కోరారు. ఈ ఉడుపు రాట కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాశ్, టెంటు మాధవి, వట్టికుల నాగమ్మ, నవగాని శరత్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు పోతిన శ్రీనివాసరావు, కృష్ణమూర్తి పాత్రుడు, వంకాయల మారుతీ ప్రసాద్,పిల్లా సూరిబాబు పసుపులేటి గోపి బెల్లాన పాపారావు, రమణమూర్తి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భూ దాన్ ఆక్రమణలు నివారించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భూదాన్ భూముల సంరక్షణకు నడుం కట్టింది సర్వోదయ మండల్. భూముల పరిరక్షణకు సర్వోదయ మండల్ కృషి చేస్తుంది అని ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండల్ చైర్మన్ ఎస్.రాంబాబు నాయుడు తెలిపారు. విశాఖ దాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

సర్వే నెం 132లోని 50.56 ఎకరాల భూదాన్ యజ్ఞ బోర్డుకు చెందిన భూమిని అన్యాక్రాంతం కాకుండా సంరక్షించుట గురించి విజ్ఞప్తి చేశారు.

ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. అలా సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాలను సామాన్య ప్రజలందరికీ అందించాలన్న లక్ష్యంతోనూ, దేశంలో ఆర్థిక అసమానతలను రూపుమాపడంలో భాగంగా, భూమి లేని నిరుపేదలకు భూమిని, నివాసాలు లేని నిర్వాసితులకు నివాస ఆవాసాలను అందించాలన్న మహా సంకల్పంతో ఆచార్య వినోబా భావే భూదాన్ ఉద్యమాన్ని ప్రారంభించి, దేశమంతా విస్తరింపజేశారు. దీనిలో భాగంగానే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి ఊరూ తిరిగి, జోలె పట్టి ప్రతి భూస్వామిని యాచించి, అర్ధించి, ఒప్పించి వారి భూములను దానంగా స్వీకరించారు.

అలా సేకరించిన భూములను అప్పటి భారత ప్రభుత్వం రాజపత్రం ద్వారా సంరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఆ విధంగా దాతల దాతృత్వంతోనూ, ఆచార్య వినోబా భావేగారి కృషితోనూ సేకరించబడిన భూములను సంరక్షించుకునేదుకు కేంద్ర స్థాయిలో 'సర్వ సేవా సంఘ్' (అఖిల భారత సర్వోదయ మండల్), రాష్ట్ర స్థాయిలో 'ఆధ్ర ప్రదేశ్ సర్వోదయ మండల్' పని చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన "భూదాన్ యజ్ఞ బోర్డు" ఏర్పాటు చేయబడి ఉంటే దానితోనూ, లేని పక్షంలో రాష్ట్ర రెవెన్యూ అధికారిక విభాగంతోనూ అనుసంధానమై సర్వోదయ మండల్ పని చేస్తుంది.

విశాఖపట్టణం జిల్లాలోని అనేక ప్రాంతాలలో భూదాన్ భూములు ఉన్నాయి. అవన్నీ కూడా అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. ఆధ్ర ప్రదేశ్ సర్వోదయ మండల్ కార్య నిర్వాహక కమిటీగా మేము వాటన్నిటినీ సర్వే ద్వారా తెలుసుకొని తమరి దృష్టికి తీసుకువస్తున్నాము. విశాఖపట్టణం జిల్లాలోని భూదాన్ భూములను సంరక్షించి, వాటిని సేకరించిన ఆచార్య వినోబా భావేగారి యొక్క మహా సంకల్పాన్ని, సర్వ సేవా సంఘ్ (అఖిల భారత సర్వోదయ మండల్) సర్వ సామాన్య ప్రజల సంక్షేమ లక్ష్యాన్ని కాపాడ వలసినదిగా కోరుతున్నాము.

విశాపట్టణం జిల్లాలోని ఆనందపురం మండలం పరదేశి పాలెం సర్వే నెం. 132లోని 50.56 ఎకరాల విస్తీర్ణం కలిగిన భూదాన్ భూమిని ఆక్రమించుకోవడానికి కొంత మంది దళారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రయత్నిస్తున్నారు. కొంత మంది రాజకీయ నాయకుల అండతో బడా బాబులు నకిలీ పత్రాలను సృష్టించి, ఈ భూమిని తమ సొంత భూమిగా మార్చుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తుండగా, మరి కొంత మంది దళారులు "ఆంధ్ర ప్రదేశ్ భూదాన్ యజ్ఞ బోర్డు" పేరుతో నకిలీ ప్రొసీడింగ్స్ తయారు చేసి, వాటి ద్వారా ఇళ్ళ స్థలాలుగా అమ్ముకుంటున్నారు. రాష్ట్ర విభజన తరువాత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో భూదాన్ యజ్ఞ బోర్డు నియామకం జరుగలేదు. అయినప్పటికీ పాత తేదీలతో నకిలీ ప్రొసీడింగ్స్ తయారు చేసి దందా కొనసాగిస్తున్నారు.

ఇటువంటి వారి నుండి సదరు భూదాన్ భూములను సంరక్షించి, భద్రపరచి, ఆచార్య వినోబా భావేగారి ఆశయానికి అనుగుణంగా, నిజమైన నిరుపేదలకు చెందే విధముగా తగిన తక్షణ చర్యలు తీసుకోవాలని, భూదాన్ భూములన్నిటికీ తక్షణమే రక్షిత బోర్డులను ఏర్పాటు చేయాలని ఏలిన వారైన తమరిని ఆధ్ర ప్రదేశ్ సర్వోదయ మండల్ కార్య నిర్వాహక కమిటీగా వేడుకుంటున్నాము. ఆగష్టు 9 నుంచి రాష్ట్ర పర్యటనలు చేస్తున్నాము అన్నారు. ఎందరో దాతలు భూములు ఇచ్చారు. విశాఖ జిల్లాలో పలు ఆక్రమణలు జరిగాయి. గత వైఎస్ ఆర్ ప్రభుత్వం కేవలం



చైర్మన్ మాత్రమే నియామకం చేశారు. ఈ గెజిట్ ను హైకోర్టు రద్దు చేసింది. చట్ట ప్రకారం బోర్డు ఏర్పాటు చేయాలి అని కోరారు. సర్వ సేవా సంఘ్ ద్వారా మండల్ ఏర్పాటు జరిగింది. సర్వోదయ మండల ప్రమేయం లేకుండా ప్రభుత్వం భూములు విక్రయించడానికి వీల్లేదు అని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ భూ దాన్ బోర్డు చైర్మన్ ఆర్.శంకర్ నాయక్ మాట్లాడుతూ, 1951 లో పేదలకు బూములు ఇవ్వడానికి వినోబా భూదాన పోచం పల్లి ఎస్ స్సి కుటుంబాల సమస్య తెలుసుకున్నారు. రక్తపాతం వద్దు అని ఆయన వారించారు. ప్రధాని నెహ్రూ తో మాట్లాడి భూములు ఇచ్చేలా చేస్తాం అన్నారు. కానీ ఎస్సీ ల సూచనతో అక్కడి భూ స్వామి ద్వారా భూములు సేకరించారు. వినోబా భూస్వాములు నుంచి లక్షలాది ఎకరాలు సేకరించారు. భూదాన్ బోర్డు ఏర్పాటు చేశారు. దేశ వ్యాప్తంగా బోర్డులను ఏర్పాటు చేశారు. విశాఖలో రెండు వేల ఎకరాలు సేకరించారు అని గుర్తు చేశారు. రెవిన్యూ శాఖ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రధాన కార్యదర్శి డి.దీన బంధు, మాట్లాడుతూ, పదేళ్ల తరువాత మాండల్ మళ్ళీ ఏర్పాటు చేశామని తెలిపారు. రెండు లక్షల 80 వేల నుంచి, 1.70 లక్షల ఎకరాలకు తగ్గింది. ఏ పి లో ఆక్రమణ అయిన భూముల సేకరణకు మీడియా సహకారం కావాలి. నిరుపేదలు కోసం వినోబా చేసిన మహా యజ్ఞం

ఉపాధ్యక్షురాలు వల్లూరి లత, మాట్లాడుతూ, పేదలకు భూములు మళ్ళీ ఇచ్చేలా చేస్తాం అన్నారు.

మీడియా సమావేశంలో తెలంగాణ భూ దాన్ బోర్డు చైర్మన్ ఆర్.శంకర్ నాయక్, ఏ పి చైర్మన్ ఎస్.రాంబాబు నాయుడు, కార్యనిర్వహక కార్యదర్శులు రవి కుమార్, జి.ప్రదీప్ దాసు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ ఏడిసిని అభినందించిన గంట్ల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్గా ఆర్. సోమన్నారాయణ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయనను సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, విశాఖ విమానాశ్రయ సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జీవీఎంసీపై పరిపాలన విభాగంతో పాటు ప్రజారోగ్య విభాగాలపై మంచి అనుభవం ఉన్న అధికారిగా నగర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు.

## విశాఖ ఈస్ట్ ఏసిపిని సత్కరించిన సీనియర్ జర్నలిస్ట్ ఉదయకుమార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగర ఈస్ట్ ఎసిపిగా కొండపల్లి లక్ష్మణమూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎసిపి కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్, చాన్విక జ్యోతి తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్, ఫోరం ఫర్ ఆర్టిఐ విశాఖ జిల్లా అధ్యక్షులు వద్దాది ఉదయకుమార్ మర్యాదపూర్వగా కలుసుకోవడం జరిగింది. ఏసిపి లక్ష్మణమూర్తిని శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. జర్నలిస్టులతో మమేకమై జరిగిన సంఘటనలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఏసిపి లక్ష్మణ మూర్తిని ఉదయకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో చాన్విక జ్యోతి సీఈవో ఆడారి తేజ పాల్గొన్నారు.

### మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు 26న జిల్లాకు రాక

**విజయనగరం:** భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సెప్టెంబరు 26న జిల్లాలో పర్యటించనున్నట్టు డా.బి.ఆర్.అంబేద్కర్ జిల్లా కలెక్టర్ తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి 26న మధ్యాహ్నం 4.20 గంటలకు విశాఖ నుంచి విజయనగరం రూరల్ మండలం కోరుకొండ రోడ్డులోని రామనారాయణం వద్దకు చేరుకుంటారని వెల్లడించారు. అదే రోజు మధ్యాహ్నం 4.30 గంటలకు రామనారాయణంలో వాల్మీకి పరిశోధన కేంద్రాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. సాయంత్రం 6.40 గంటలకు కోరుకొండ సైనిక స్కూల్ చేరుకొని అక్కడ బస చేస్తారని తెలిపారు. 27న ఉదయం 5.45 గంటలకు విజయనగరం రైల్వేస్టేషన్‌కు చేరుకొని రైలులో భువనేశ్వర్ బయలుదేరి వెళ్లనున్నట్టు తెలిపారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258,
Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.